# గోదావర్రీ

భద్రాద్రి వద్ద ఉధృతంగా గోదావరి
35 అడుగులు దాటి ప్రవాహం
తాలిపేరు ఉగ్రరూపం, అన్ని గేట్లు ఎత్తివేత
ఏజెన్సీలో నీట మునిగిన రహదారులు
చింతూరు మండలంలో రోడ్డుకు భారీ గండి
నిలిచిన అంతరాష్ట్ర రాకపోకలు



భద్రాచలం, ప్రభాతవార్త :
భద్రాచలం ఏజెన్సీలో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో ఓ వైపు జనజీవనం అస్తవ్యస్తంగా మారగా, మరోవైపు వాగులు, వంకలు పొంగి పొర్లుతుండడంతో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలలో




ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 21, జులై 2024 16 పేజీలు


భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలు : కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ 16 లో..

# కోటిన్నర దారిమళ్ళిందా ?

16వ పేజీలో...

పెదవాగు మరమ్మతుల్లో చేతివాటం
కేంద్రం కళ్ళుకప్పిన ఇరిగేషన్
వీళ్ళకి సంబంధమే లేనప్పుడు ముంజూరు ఇచ్చిందెవరు
తెరవెనుక కథ నడిపిన పెద్దలెవరు
క్రస్ట్‌గేట్ రిపేర్ల వివరాలేంటి
ధ్వంసమైన రిజర్వాయర్ బాగుచేతకు రూ.25కోట్ల ప్రతిపాదనలు
జిఆర్ఎంబి అనుమతి అనివార్యమంటున్న ఇంజనీర్లు
ఆ నలుగురిపై చర్యలకు రంగం సిద్ధం

అశ్వారావుపేట-ప్రభాతవార్త











# జడివాన

పొంగిన వాగులు, వంకలు
నీట మునిగిన పంట పొలాలు
ఉప్పొంగిన తాలిపేరు
25 గేట్లు ఎత్తివేత
1,31,840వేల క్యూసెక్కుల నీరు విడుదల

2వ పేజీలో...










# గోదా“వర్రీ”

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆందోళన అలుముకుంది. భద్రాచలం వద్ద శనివారం ఉదయం 9 గంటలకు 32.2 అడుగులు ఉన్న గోదావరి క్రమేపీ పెరుగుతూ వచ్చి రాత్రి 7 గంటలకు 35.4 అడుగులకు చేరుకుని ఉధృతంగా ప్రవహిస్తోంది. భద్రాచలం పట్టణంకు ఎగువ భాగంలో ఉన్న దుమ్ముగూడెం, పేరూరు వద్ద కూడా గోదావరి పెరుగుతూ ఉంది. మరోవైపు భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి రెట్టింపు అవుతోంది. ఇదిలా ఉండగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టులోకి భారీగా వర్షపు నీరు చేరుకోవడంతో శనివారం ప్రాజెక్టు అధికారులు ప్రాజెక్టులో ఉన్న మొత్తం 25 గేట్లను కూడా పైకి ఎత్తి దిగువ భాగానికి 1,43,248 క్యూసెక్కుల వరద నీటిని దిగువ భాగానికి విడిచిపెట్టారు.

**-ఏజెన్సీలో రహదారుల జలదిగ్బంధం**

తెలంగాణలోకి గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో భద్రాచలం ఏజెన్సీకు దిగువ ఉన్న ఏపీలో కలిసిన భద్రాచలం నియోజకవర్గానికి చెందిన గత మండలాలు కూనవరం, వీ.ఆర్.పురం, చింతూరు మండలాలో పలు గిరిజన గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయి. కూనవరం మండలంలో శబరి ఉధృతి పెరగడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మండలంలో పంద్రాజుపల్లి ప్రధాన రహదారిపైకి వరద నీరు చేరుకోవడంతో కూనవరం – చింతూరు మండలాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వీ.ఆర్.పురం మండలాలో చీకటివాగు, సోకిలేరు, అత్తాకోడళ్ళ వాగు పొంగి పొర్లడంతో ప్రధాన రహదారిపైకి వరద నీరు చేరి వీ.ఆర్.పురం – చింతూరు మండలాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. చింతూరు మండలం కల్లేరు – కొయ్యగైర్ మధ్యాహ్నం ఉప ప్రధాన రహదారికి భారీ గండి పడడంతో ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, తెలంగాణ రాష్ట్రల మధ్య రాకపోకలు స్థంభించాయి. దీంతో ప్రయాణికులు పడరాని పాట్లు పడుతున్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టకపోవడంతో గోదావరి మరింత పెరిగే అవకాశం ఉంది. భద్రాచలం వద్ద గోదావరి 43 అడుగులు దాటితే మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేస్తారు. అదే జరిగితే మరికొన్ని ప్రాంతాలు జలమయమయ్యే అవకాశం ఉంది.

# జడివాన

**-పొంగిన వాగులు, వంకలు**

**-నీట మునిగిన పంట పొలాలు**

**-ఉప్పొంగిన తాలిపేరు**

**-25 గేట్లు ఎత్తివేత**

**-1,31,840వేల క్యూసెక్కుల నీరు విడుదల**

**-తాలిపేరు ప్రాజెక్టును సందర్శించిన ఆర్డీవో దామోదర్‌రావు**

**-వరద సహాయక చర్యల్లో రెవెన్యూ, పంచాయతీ, పోలీసు శాఖ అధికారులు**





**చర్ల, ప్రభాతవార్త :**

చర్ల మండలంలో శుక్రవారం రాత్రి శనివారం ఉదయం వరకు జడివాడ కురిసింది. ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లాయి. ఛత్తీస్‌ఘడ్ అటవీ ప్రాంతానికి కూతవేటు దూరంలో ఉండడంతో అటవీ ప్రాంతంలో కురిసిన భారీ వర్షానికి చెరువులు, కుంటలు పూర్తిస్థాయిలో నిండుకుని నిండుకుండను తలపిస్తూ అలుగులు పారాయి. పూర్వం కాకతీయ రాజులు పాలించిన ఈ ప్రాంతంలో గొలుసుకట్టు చెరువులను నిర్మించారు. ఈ గొలుసుకట్టు చెరువులు అన్ని నిండుకుని అలుగులు పోస్తూ గోదావరిలోకి వరద నీళ్ళు పరవళ్ళు తొక్కింది. చెరువులను ఆక్రమించుకుని పంట పొలాలు వేసిన రైతుల చేలు మునిగాయి. ఒక్కసారిగా వరద తాకిడి ఎక్కువ కావడంతో ముత్యాలవారి చెరువు గండిపడి వరద నీరు పంట పొలాలను ముంచెత్తింది.

**-ఈతవాగు లోలెవెల్ బ్రిడ్జి మునక**

అర్ధరాత్రి జోరుగా కురిసిన భారీ వర్షానికి ఈతవాగు లోలెవెల్ చప్టా నీట మునిగింది. దీంతో కొత్తపల్లి లింగాపురం గొంపల్లి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఆయా గ్రామాల ప్రజలు అత్యవసర పని మీద చర్లకు రావాలంటే మొగళ్ళపల్లి మీదగా చర్లకు చేరుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఎన్నో ఏళ్ళుగా హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు ఎప్పటి నుంచో కోరుతున్నారు. మరో పక్క లెనిన్ కాలనీ శివారులో గల దీపాలవాగు పొంగి ప్రవహించడంతో ఉంజుపల్లి, వద్దిపేట, పూసుగుప్ప గ్రామాలతో పాటు ఛత్తీస్‌ఘడ్ వెళ్ళే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సీఐ రాజువర్మ, ఎస్సై నర్సిరెడ్డి తన సిబ్బందితో అక్కడకు చేరుకుని ట్రాక్టర్ సహాయంతో ప్రయాణికులను వాగు దాటించారు.

**-పాఠశాలలను ముంచెత్తిన వర్షపు నీరు**

ముందుచూపు లేక నిర్మించిన అనేక పాఠశాలలు వర్షపు నీటిలో మునిగిపోయాయి. మండలంలోని కొత్తపల్లి రాళ్ళగూడెం పాతచర్లతో పాటు మరికొన్ని పాఠశాలల్లో వర్షపు నీరు మోకాళ్ళలోతుతో నిండిపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారు. దీంతో పాఠశాలలకు సెలవు ప్రకటించారు. అధిక వర్షాల వలన నిత్యం ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. ప్రత్యామ్నాయ మార్గాలపై అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు.

**-ఉప్పొంగిన తాలిపేరు**

ఛత్తీస్‌ఘడ్ అటవీ ప్రాంతంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు చింతవాగు, తాలిపేరు, రోటెంతవాగు ప్రమాదకరస్థాయిని దాటి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వీటి ద్వారా దిగువ ఉన్న తాలిపేరులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. వరద ఉధృతిని పరిశీలించిన ఇరిగేషన్ అధికారులకు ప్రాజెక్టుకు చెందిన 25 గేట్లను పూర్తి స్థాయిలో ఎత్తి 1,31,840 క్యూసెక్కుల వరద నీటిని దిగువ ఉన్న గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. ఎగువ ప్రాంతం నుంచి ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో 1,34,500 క్యూసెక్కుల నీరు వస్తుంది. తాలిపేరుకు వరద ఉధృతి పెరగడంతో భద్రాచలం ఆర్డీవో ప్రాజెక్టును సందర్శించి వరద తాకిడిపై ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారని, ఈ క్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. అధిక వర్షాల నేపథ్యంలో రెవెన్యూ, పంచాయతీ, పోలీసు శాఖ అధికారులు, అప్రమత్తమై ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

# అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను ఘనంగా జరుపుకుందాం

**-మావోయిస్టు నేత ఆజాద్**

**చర్ల, ప్రభాతవార్త :**

జూలై 28 నుంచి ఆగష్టు 3 వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను ఘనంగా జరుపుకుందామని, ప్రజలపై కొనసాగుతున్న విప్లవ ప్రతిఘాతుక కగార్ ఆపరేషన్‌ను ప్రజా ఉద్యమాల ద్వారా ఓడిద్దామని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) భద్రాద్రికొత్తగూడెం - అల్లూరిసీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ పేరిట శనివారం పత్రికలకు పంపిన లేఖలో పేర్కొని ఉంది. మన దేశంలో నక్సల్బరీ సాయుధ రైతాంగ తిరుగుబాటు నుంచి నేటి వరకు నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం 50 సంవత్సరాలుగా ప్రజాయుద్ధం సాగుతోందని ఆ లేఖ ద్వారా తెలియజేశారు. జూలై 28 నుంచి ఆగష్టు 3 వరకు గ్రామగ్రామాన సంస్మరణ సభలు జరపండి, అమరవీరుల విలువలను, ఆదర్శాలను, త్యాగాలను సాహసాన్ని, అంకితభావాన్ని, నిబద్ధతను అలవర్చుకుందాం, ఎత్తిపడుదాం ..



అమరుల ఆశయాలను వెలుగులో ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేద్దాం, నక్సల్బరీ ప్రజాయుద్ధ బాటే దేశ విముక్తికి మార్గమని వెలుగెత్తి చాటుదాం, అమరుల నెత్తుటి పతాకాను సమున్నతంగా ఎత్తిపడుదాం, మార్క్సిజం - లెనినిజం - మావోయిజం వర్ధిల్లాలి ..! నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి ..!, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) వర్ధిల్లాలి అంటూ ఆ లేఖలో నినదించారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేసిన కార్పొరేటర్

**కార్పొరేషన్, జులై 20, ప్రభాతవార్త:**



ఖమ్మంజిల్లా అభివృద్ధి ప్రదాత వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం స్ధానిక 24వ డివిజన్‌లో నివాసముండే షేక్ సైదులుకు సిఎంఆర్ఎఫ్ చెక్‌ను స్ధానిక కార్పొరేటర్ కమర్తపు మురళి చేతుల మీదుగా శనివారం అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి డివిజన్ నాయకులు, నగర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలకు సెలక్ట్ అయిన విద్యార్ధులను ఆదుకోవాలి



**మాల మహానాడు టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య**

**ఖమ్మం విద్యావిభాగం, జులై 20, ప్రభాతవార్త:**

బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో సెలక్ట్ అయిన విద్యార్ధులను చేర్పించుకోకుండా పాఠశాల యాజమాన్యం ఇబ్బంది పెడుతున్నాయని మాల మహానాడు టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. స్కూల్స్ ప్రారంభమయి రెండు నెలలు గడుస్తున్నా విద్యార్ధులను జాయినింగ్ చేసుకోకుండా ప్రభుత్వం ఇచ్చే ఫీజ్ మాకు సరిపోదని అదే విధంగా ప్రభుత్వం ఇచ్చే అమౌంట్ మేము అందించే విద్యకు యూనిఫామ్, షూస్, పాఠ్యపుస్తకాలు కొనుక్కోవాలని షరతులు పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా కొన్నిస్కూళ్లలో బస్సుఫీజు కడితినే బస్సు ఎక్కించుకుంటామని అంటున్నారని, కూలి,నాలీ చేసుకునే విద్యార్ధుల తల్లిదండ్రులు మేము ఈ ఫీజులు కట్టలేమని రోజు స్కూల్‌కి దింపి మరలా తీసుకురావడం వల్ల తల్లిదండ్రులు ఇబ్బందులకు గురువుతున్నారన్నారు. ఈ విషయంపై డిడికి వివరణ ఇవ్వగా అందుబాటులో లేరని వారు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చొరవ తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు టౌన్ వైస్ ప్రెసిడెంట్ తలారి రాధకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 వాయిదా పట్ల హర్షం

**పాలేరు యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య సురేష్‌నాయక్ హర్షం**

**ఖమ్మం రూరల్, జులై 20, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించే గ్రూప్ 2 పరీక్షను ప్రభుత్వం వాయిదా వేయడం పట్ల పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య సురేష్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఆగస్టు 7,8 తేదిల్లో జరగవల్సిన గ్రూప్2లో ఉన్నటువంటి 738 ఉద్యోగాలకు గాను 5.51లక్షల మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ పరీక్షను వాయిదా వేయడం వలన నిరుద్యోగ అభ్యర్ధులకు పరీక్షా సమయం ఎక్కువగా ఉండటంతో మేధాశక్తిని పెంచుకునే సువర్ణఅవకాశం లభించిందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.నిరుద్యోగుల సూచనను పెద్ద మనసుతో అర్ధం చేసుకొని గ్రూప్ 2 పరీక్షా తేదిని పొడిగించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎంపీ వద్దిరాజు పిండిప్రోలులో పరామర్శ

**ఖమ్మం రూరల్, జులై 20, ప్రభాతవార్త:**



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ఇటీవల మృతి చెందిన సిపిఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు రాయల చంద్రశేఖరరావుకు ఘనంగా నివాళులర్పించారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలులోని నివాసంలో ఆయన చిత్రపటానికి ఎంపీ రవిచంద్ర పూలు జల్లి శ్రద్ధాంజలి ఘటించారు. చంద్రశేఖరరావుకు భార్య విమల, కుమారుడు పావెలన వారి కుటుంబ సభ్యులను ఎంపీ వద్దిరాజు పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని అండగా ఉంటామని చెప్పి ధైర్యంగా ఉండాలని కోరారు.

## జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వినియోగించుకోండి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

తెలంగాణ జనసేన కోసం పనిచేసే ప్రతి కార్యకర్త భద్రతను దృష్టిలో ఉంచుకుని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ క్రియాశీలక సభ్యత్వ నమోదుకు శ్రీకారం చుట్టారని పినపాక నియోజకవర్గంలో కో.ఆర్డినేటర్ కొనసా అంకబాబు, పినపాక నియోజకవర్గం జనసేన నాయకులు గోవిందు వెంకటేశ్వరరావు, ఆకుల రఘు తెలిపారు. నాలుగవ వ్రత సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 18 నుంచి 28 వరకు కొనసాగుతుందని, దీని ద్వారా రూ.5లక్షల ప్రమాద భీమా, రూ.50వేల వరకు గాయపడిన వారికి అందించడం జరుగుతుందని తెలిపారు. కావున జనసేన కార్యకర్తలు, వీరమహిళలు, పవన్‌కళ్యాణ అభిమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు అంకబాబు కొనసా 9949405266, గోవిందు వెంకటేశ్వర్లు 9703499020, ఆకుల రఘు 98483 71143లను సంప్రదించాలని సూచించారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం వితరణ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన బూర్గంపహాడ్‌లో గల అంబేద్కర్ కాలనీకు చెందిన ఇనపనూరి ఈశ్వరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఏబీఆర్ యూత్ ఆధ్వర్యంలో శనివారం 50 కేజీల బియ్యాన్ని, ఆర్థిక సహాయాన్ని ఈశ్వరమ్మ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీఆర్‌యూత్‌కు చెందిన తోకల రవిప్రసాద్, కేసుపాక రామకృష్ణ, కనకం రాజేష్, కేసుపాక వెంకటేశ్వర్లు, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, నందిపాటి వెంకటేశ్వర్లు, కేసుపాక మల్లేశ్వరరావు, తోకల మోహన్‌రావు, కేసుపాక రఘురామ్, అలవాల దుర్గాప్రసాద్, కేసుపాక రాజేష్, గోర్ల వెంకటేశ్వర్లు, తోకల లక్ష్మణ్, కేసుపాక వంశీ, ఇసంపల్లి విక్రమ్, గండికోట వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - మణుగూరు లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన తహశీల్దార్ రాఘవరెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 20 :

భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతేతప్ప బయటికి రావద్దని మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి అన్నారు. ఆయన శనివారం మండలంలోని లోతట్టు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా గోదావరి పరీవాహక ప్రాంతాలతో పాటు వాగులు, చెరువులను, అంతర్గత రహదారులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎట్టిపరిస్థితుల్లో కూడా గోదావరిలోకి వెళ్లవద్దన్నారు. ప్రజలు వాగులు, వంకలు దాటి పొలం పనులకు వెళ్లవద్దని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే సమాచారం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్ఐలు శ్రీనివాసరావు, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలు తెలుసుకునేందుకే పల్లెయాత్ర

### - మణుగూరు సామాజిక కార్యకర్త కర్నె రవి

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 20 :



ప్రజాసమస్యలు తెలుసుకునేందుకే పల్లెయాత్ర నిర్వహిస్తున్నట్లు మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె రవి అన్నారు. ఆయన శనివారం మండలంలోని కట్టుమల్లారం, గుట్టమలారం గ్రామపంచాయతీల్లోని పలు గ్రామాల్లో పర్యటించి ప్రజాసమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, ఎన్నో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రధానంగా అంతర్గతరోడ్లు లేక, విద్యుత్‌దీపాలు వెలుగక, మురికికాల్వలు శుభ్రంగా లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. వర్షాలకు రోడ్లపై చిమ్మచీకట్లో భయంతో నడుస్తున్నారన్నారు. దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని, దోమల నివారణకు చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు మలేరియా వంటి వ్యాధుల భారినపడుతున్నారని ఆయన తెలిపారు.

## వర్షానికి పొలాల్లో నిలిచిన నీరు

కామేపల్లి, జూలై 20 ప్రభాతవార్త:

కామేపల్లి మండల వ్యాప్తంగా 4రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పంట పొలాల్లో నీరు నిలిచింది.ఇలాంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో వర్షాధార పంటలైన పత్తి, వరి, మిర్చి పంటలు పండిస్తున్న రైతులు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయాధికారి భూక్యా తారాదేవి శనివారం కోరారు.వర్షం నీరు నిల్వవుండా మురుగు కాల్వలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## తడిగా ఉన్న కరెంటు స్థంబాలను తాకవద్దు....

కామేపల్లి, జూలై 20 ప్రభాతవార్త :

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గ్రామాలలో,వ్యవసాయ పొలాల మధ్య ఉన్న కరెంట్ స్థంబాలు తడిగా ఉన్నా ఇంటి గోడలు, మోటారు స్టార్టర్లు, తెగి పడిన విద్యుత్ తీగలు, సర్వీస్ వైర్లు ఎవ్వరు కూడా తడిగా ఉన్నప్పుడు తాకరాదని కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు శనివారం కోరారు.ఏదైనా సమస్య ఉన్నప్పుడు సంబంధిత అధికారులు, సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు.లేదా దగ్గరలో ఉన్న విద్యుత్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు.

## వరద ముంపు ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే డా.తెల్లం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని గోదావరి వరద ముంపు ప్రాంతాలైన రామాలయం ప్రాంతం, అయ్యప్పకాలనీ, అశోక్‌నగర్ కాలనీ, సుభాష్‌నగర్ కాలనీలో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అధికారులతో కలిసి శనివారం పర్యటించారు. జోరు వానను సైతం లెక్కచేయకుండా పర్యటించి కాలనీలలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలలో డ్రైనేజీ సమస్యలు, కరెంట్ పోల్స్, వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నామని తెలియగా, వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దీంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట మండల నాయకులు రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, అరికెల తిరుపతిరావు, నర్రా రాము, చింతాడి చిట్టిబాబు, మామిడి పుల్లారావు, భీమవరపు వెంకట్‌రెడ్డి, చేగొండి శ్రీనివాస్, ఒగ్గే రమణ, యూత్ నాయకులు గాడి విజయ్, మాచినేని భాను, పుల్లగిరి నాగేంద్ర, బెతంపూడి భరత్, పిట్టల రాజు, జమీర్, మహిళా నాయకురాలు సాయికుమారి, పిట్టల లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ సతీష్ తెలిపారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని గోదావరి పరివాహక ప్రాంతాలలో శనివారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మోతె, ఇరవెండి లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రానున్న రెండు రోజులు వర్షాలు విస్తారంగా కురిసే అవకాశం ఉన్నందున అవసరం అయితే తప్ప బయటకు రావద్దని తెలియజేశారు. ఈయనతో పాటు స్థానిక ఎస్సై రాజేష్, అదనపు ఎస్సై నాగభిక్షం, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంత ప్రజలకు అండగా ఉంటాం

### -బట్టా విజయ్‌గాంధీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

నియోజకవర్గ వ్యాప్తంగా గోదావరి వరద క్రమక్రమంగా పెరుగుతున్న సందర్భంగా లోతట్టు ప్రాంత ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా యువజన కాంగ్రెస్ శ్రేణులకు, బట్టా మల్లయ్య చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు సమాచారం అందించాలని కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ నాయకుడు బట్టా విజయ్‌గాంధీ కోరారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులుగా, సాటి సేవా పరులుగా తక్షణమే అందుబాటులో ఉంటామని తెలియజేశారు.

## నేరాలు-దారుణాలు

## గల్లంతైన జాలరి మృతదేహం లభ్యం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ములుగు జిల్లా వెంకటాపురం మండలం స్థానిపర్తి గ్రామానికి చెందిన బాణారి రాజు (45) అనే మత్స్యకారుడు గత రెండు రోజుల క్రితం గోదావరి నదిలో చేపల వేటకు వెళ్ళి వరద ప్రవాహంలో గల్లంతయ్యాడు. అతని ఆచూకీ కోసం గత రెండు రోజులుగా అధికారులు, కుటుంబసభ్యులు గోదావరి నదిలో వెతకసాగారు. ఇదిలా ఉండగా .. దుమ్ముగూడెం మండలం సున్నంబట్టి గ్రామ సమీపంలోని గోదావరి నదిలో మత్స్యకారుడు బాణారి రాజు మృతదేహం శనివారం లభ్యమైంది. సమాచారం తెలుసుకున్న దుమ్ముగూడెం పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి కుటుంబసభ్యులకు సమాచారం అందించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## తేజ మృతి తీరని లోటు

కామేపల్లి, జూలై 20 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాలోతు తేజ (52) మృతి చెందడంతో తేజ పార్థివ దేహాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి శనివారం సందర్శించి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి, పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపాన్ని ప్రగాఢ సానుభూతి తెలిపారు.మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ, పార్టీ పట్ల అంకితభావంతో పనిచేశారని, అలాంటి వ్యక్తిని కోల్పోవడం, వారి కుటుంబానికి, పార్టీకి తీరని లోటని పేర్కొంటూ వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండదండలు ఎప్పటికి ఉంటాయని మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు మాలోతు సరిరామ్ నాయక్, ఎంపీటీసీ సభ్యులు మాలోతు శంకర్‌నాయక్, మాజీ ఉప సర్పంచ్‌లు బానోత్ బాబు నాయక్, జల్ల శ్రీను, నాయకులు మాలోతు మున్నా నాయక్, భూక్యా బాలు నాయక్, మాలోతు సర్వన్, బానోతు సంతునాయక్, సొసైటీ డైరెక్టర్ జైత్రం, దారావత్ సంతు, మాలోతు కృష్ణ, కిషన్ నాయక్, శశిబాబు, చిన్న నాయక్, మాలోతు ప్రేమ్‌కుమార్, మాలోతు భావుసింగ్, లావుడ్యా వినోద్, వారి కుమారులు మాలోత్ రాజ్‌కుమార్ (పంచాయితీ సెక్రటరీ) తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో కుండపోతగా వర్షం

### ఎడతెరిపి లేని వర్షంతో సామాన్య ప్రజా జీవనం అస్తవ్యస్తం

కామేపల్లి, జూలై 20 ప్రభాతవార్త:



కామేపల్లి మండలంలో శనివారం కుండపోతగా వర్షం కురిసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణీ కారణంగా కుండపోతగా వర్షం కురిసింది.ఎడతెరిపి లేని వర్షంతో సామాన్య ప్రజా జీవనానికి అంతరాయం ఏర్పడింది. గత 4రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో వాగులు, వంకలు పొంగి



పొర్లుతున్నాయి.చెరువులు, చెక్ డ్యాములు నీటితో నిండి కళకళలాడుతున్నాయి. సాగు నీటి వనరులకు సమీపంలో రైతులు సాగుచేసిన పంట పొలాల్లో భారీ వర్షంతో వరద నీరు నిలిచిఉంది.దీంతో పంట నష్టం వాటిల్లే అవకాశముందని రైతులు ఆందోళన చెందుతున్నారు.అధిక వర్షాలు తమను అవస్థల పాలు చేస్తున్నాయని వాపోయారు.భారీ వర్షాలతో పల్లెల్లో పారిశుద్ధ్యం లోపించింది.దీంతో దోమల బెడద నెలకొంది.గ్రామాల్లో అంతర్గత రహదారులు బురదమయం అయ్యాయి.కనీసం నడవడానికి కూడా వీల్లేకుండా ఉన్నాయి.దీంతో ప్రజలు,వాహనదారులు ఇక్కట్లకు లోనయ్యారు.విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో వినియోగదారులు అవస్థలు పడ్డారు.వర్షాలు కరుణించి శాంతించి తమ పంటలను కాపాడాలని రైతులు కోరుకుంటున్నారు.




# ఆదివాసీ చట్టాల అమలుపై యువత పోరాటాలకు సిద్ధం కావాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఏజెన్సీలోని ఆదివాసీల అభివృద్ధికి ప్రభుత్వాలు తీసుకువచ్చిన చట్టాల అమలు కొరకు ఆదివాసీ యువతీ, యువకులు పోరాటాలకు సిద్ధం కావాలని ఆదివాసీ సంఘాల కార్యాచరణ వేదిక పిలుపునిచ్చింది. శనివారం దుమ్ముగూడెం మండలం నడికుడి పంచాయతీలోని వీవీఆర్ ఫంక్షన్‌హాల్‌ల్లో ఆదివాసీ సంఘాల కార్యాచరణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఆదివాసీ సంఘ నాయకులు మాట్లాడుతూ .. ఏజెన్సీ చట్టాలకు, హక్కులకు భంగం కలిగే ప్రమాదం పొంచి ఉందని, వాటిని అమలు కోసం యువతీ, యువకులు పోరాటాలకు సిద్ధం కావాలని వారుపిలుపునిచ్చారు. ఆగస్టులో జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని ఆదివాసీ సంఘాల చట్టాల హక్కులు, రిజర్వేషన్‌లు, ఫలాలు పూర్తి స్థాయిలో అడవి బిడ్డలకు దక్కాలని ఆ దిశగా అడుగులు వేయాలని వారు పిలుపునిచ్చారు. కణితి రాముడు, కొముురం దామోదర్‌రావు, సోయం కామరాజు, ముర్రం వీరభద్రం, కుంజా శ్రీనివాస్, తెల్లం సీతమ్మ, రేసు లక్ష్మి, సోందె మల్లుదొర, తునికి కామేష్, పలువురు ఆదివాసీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గౌరవరం ఆశ్రమ పాఠశాలలో వైద్యశిభిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



పర్ణశాల పీహెచ్‌సీ వైద్యాధికారి డా. రేణుకారెడ్డి ఆధ్వర్యంలో ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామమైన గౌరవరం ఆశ్రమ పాఠశాలలో శనివారం ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పైడిగూడెం గ్రామంలో చిన్నపిల్లలకు వ్యాధినిరోధక టీకాలను అందించారు. ఈ కార్యక్రమంలో టీహెచ్‌ఎస్ వెంకటనర్సమ్మ, హెచ్.ఏ.నాగేశ్వరరావు, ఏఎన్‌ఎం సారిక, పలువురు ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఐటిఐలో ప్రవేశాల కొరకు ధరఖాస్తుల ఆహ్వానం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



2024 -2025 సంవత్సరమునకు గాను ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐలలో ప్రవేశాల కొరకు, రెండవ విడత ఆన్‌లైన్ ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రభుత్వ ఆశ్రమ పారిశ్రామిక శిక్షణ సంస్థ, కృష్ణసాగర్ ప్రిన్సిపల్ లక్ష్మణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్దులు ఐటీఐ.తెలంగాణ.జీవోవి.ఇన్ అనే వెబ్‌సైట్ నందు ధృవీకరణ పత్రాలు అప్‌లోడ్ చేసుకుని, పదవ తరగతి పాసై 1.8.2024 నాటికి 14 సంవత్సరాలు నిండి ఉండాలని, ఈ నెల 21వ తేదీ ఆదివారం వరకు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు సమర్పించాలని ఆయన అన్నారు.

# నిత్యం ప్రజల్లోనే...

-విస్తృతంగా పర్యటిస్తున్న ఎమ్మెల్యే డా.తెల్లం

-కాలనీలలోని సమస్యలపై సమీక్షిస్తున్న వైనం

-సమస్యల పరిష్కారానికి కసరత్తులు

-వెల్లువెత్తుతున్న హర్షాతిరేకాలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు పాలన పరంగా తన మార్క్‌ను చూపిస్తున్నారు. నిత్యం కాలనీలలో విస్తృతంగా పర్యటిస్తూ సమస్యలపై అధ్యయనం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి సమస్యలకు గల కారణాలను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ప్రజలు ఎమ్మెల్యే కార్యాలయం వద్దకు వచ్చి కాలనీలలోని సమస్యల గురించి విన్నవించగానే మరుసటి రోజే స్వయంగా కాలనీలలో పర్యటించి సమస్యలను తెలుసుకుంటున్నారు. ఇటీవల రాజుపేట, సుభాష్‌నగర్ కాలనీ, అయ్యప్పకాలనీ, ఏఎంసీ కాలనీ, అశోక్‌నగర్ కొత్తకాలనీ తదితర కాలనీలలో పర్యటించి డ్రైనేజీ వ్యవస్థ, నూతన రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటు వంటి సమస్యలు తన దృష్టికి



రాగానే వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి పూడిక తీయాలని, నూతన రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని ఆదేశిస్తున్నారు. ఖాళీ స్థలాల్లో మొలిచిన పిచ్చిమొక్కల వలన దోమలతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీలలోని వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని రాగా వెంటనే గ్రామపంచాయతీ ఈవోను పిలిపించి జేసీబీతో మొక్కలను తీసివేయించడం, కరకట్టకు ఆనుకుని ఉన్న నివాసాలకు కరెంటు స్థంబాలు లేవని, లో వోల్టేజీ సమస్య ఉందని తెలియజేయగా కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయమని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించడం, నూతన కరెంటు స్థంబాలు ఏర్పాటు చేయించడం, కాలనీలలో మిషన్ భగీరథ నీళ్ళ కొరత ఉందని తెలియజేయగానే వెంటనే మిషన్ భగీరథ ఏఈను వివరణ అడిగి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. అదేవిధంగా అంబాసత్రం ఏరియాలో రహదారులు లేక ప్రజలు, కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని సమస్యను పరిష్కరించేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. చేసిన పనులపై నివేదికలు తెప్పించుకుని పరిశీలిస్తున్నారు. అదేవిధంగా ఇటీవల కురుస్తున్న మోస్తారు వర్షాలకు రాజుపేట కాలనీ జలమయం కావడంతో సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు రాజుపేట కాలనీను సందర్శించి నీళ్ళు నిల్వ ఉండడానికి గల కారణాలను తెలుసుకున్నారు. చర్ల రోడ్డు నందు కల్వర్ట్‌ను ఆక్రమించి భవనం కట్టారని తెలుసుకున్నారు. దీని కారణంగానే డ్రైనేజీలు సైతం నిండి ప్రధాన రహదారిపైకి డ్రైనేజీ నీళ్ళు వస్తున్నాయని గ్రహించి, వెంటనే పంచాయతీ ఈవోను సంప్రదించి డోజర్ సహాయంతో కల్వర్ట్ మరమ్మత్తులు పనులను, నిర్మించిన భవనంలో కల్వర్టు వెడల్పు పనులను దగ్గరుండి చేయించి సమస్యలను పరిష్కరించారు.

తాజాగా ... శనివారం గోదావరి



వరద ముంపు ప్రాంతాల్లో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పర్యటించారు. స్థానిక ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలలోని పలు సమస్యలను తెలుసుకుని అధికారులకు సమస్య పరిష్కరానికి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు యుద్ధప్రతిపాదికన చేయాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వైద్యుడు కావడంతో ప్రజలకు వైద్యపరంగా పలు ఆరోగ్య సూచనలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో స్వయంగా నియోజకవర్గ శాసనసభ్యుడు డా.తెల్లం కాలనీలలోకి వచ్చి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడం పట్ల భద్రాచలం ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తున్నారు. డా.తెల్లం వెంకట్రావు అభినందనలు తెలియజేస్తున్నారు.

# డీపీవో ఆకస్మిక పర్యటన

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి బూర్గంపహాడ్ మండలంలో శనివారం ఆకస్మికంగా పర్యటించారు. గోదావరి వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ఇతర గ్రామపంచాయతీలలో కూడా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని దృష్టిలో ఉంచుకుని కార్యదర్శులందరూ అందుబాటులో ఉండి పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా పంచాయతీ ఏవో, కొత్తగూడెం ఇంచార్జ్ డీఎల్‌పీవో రమణ, మండల పంచాయతీ అధికారి సునీల్, ఆయా పంచాయతీల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దత్తశేషసాయిబాబా మందిరం వద్ద గురుపౌర్ణమి వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదత్తశేషసాయిబాబా వారి మందిరంలో గురుపౌర్ణమి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షుడు వీటీవీ రమణారావు ఒక ప్రకటనలో భక్తులకు తెలిపారు. గురుపౌర్ణమి సందర్భంగా బాబా వారి ఆలయంలో ఉదయం 5 గంటల నుంచి పూజా కార్యక్రమాలు జరుగుతాయని, బాబా వారికి అభిషేకములు, కాగడ హారతి, మధ్యాహ్న హారతి, సంధ్యాహారతి, సేజ్ హారతి తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై బాబా వారి అనుగ్రహం పొందాలని వారు విజ్ఞప్తి చేశారు.

# నర్సాపురంలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ము గూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో ఉన్న సూదిరెడ్డి నాగిరెడ్డి, ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం బోళ్ల వెంకటేశ్వర్లు తల్లిదండ్రులకు స్వాగతం పలికి మాట్లాడుతూ .. ఈ విద్యాసంవత్సరంలో పాఠశాలలోని విద్యార్దుల హాజరు శాతం పెంచేందుకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించామని, పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికి యూనిఫాంలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందించినట్లు తెలిపారు. ప్రతి నెల 3వ శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహిస్తున్నామని, విద్యార్థుల యొక్క అభివృద్ధి ఎదుగుదలకు సమావేశాలు ఎంతో ఉపయోగకరమైనవని ఆయన తెలిపారు. 10వ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక మైన శ్రద్ధ తీసుకుంటున్నట్లు, ప్రతి నెల, ప్రతి సబ్జెక్టులో 3 స్లీప్‌టెస్టులునిర్వహిస్తున్నామని, తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థులు కూడా ఇంటి వద్ద చదువుకునేటట్లు తల్లిదండ్రులు శ్రద్ధ చూపించాలని ఉపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పలువురు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

వరద ప్రభావిత ప్రాంతమైన బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఉన్న కొల్లు చెరువును, లోతట్టు ప్రాంతాలను తహసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి శనివారం పరిశీలించారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఉన్న తహసిల్దార్, ఎంపీడీవో, పోలీసు వారి సహాయ సహాకారాలు తీసుకోవాలని సూచించారు. రాబోయే రెండు రోజులు వర్షాలు భారీగా పడే సూచనలు ఉన్నాయని తెలిపారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలిః కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త:

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతుందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ సూచించారు. శనివారం సాయంత్రం 6గంటల వరకు నీటిమట్టం 35.30 అడుగులకు చేరుకుందన్నారు. భద్రాచలం నుంచి 5.99లక్షల క్యూసెక్కుల నీరు విడుదల అవుతుందన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని తెలిపారు. అత్యవసర సేవలకు కలెక్టరేట్‌లో 24గంటల కంట్రోలు రూములను ఏర్పాటు చేశామన్నారు. కంట్రోలు రూం నంబర్లు 08744- 241950 (ల్యాండ్‌లైన్). వాట్సప్ 9392 919 743 (మొబైల్‌ఫోన్) నంబర్‌కు వీడియోలు, మెస్సెజ్‌ల ద్వారా సమాచారాన్ని అందించాలని కోరారు.

భారీ వర్షాలతో గోదావరి నీటిమట్టం భద్రాచలం వద్ద క్రమంగా పెరుగుతుంది.

– గోదావరి ప్రమాద హెచ్చరికల స్థాయి జారీ ఇలాః

| హెచ్చరిక | నీటిమట్టం | విడుదలయ్యే నీరు (లక్షల క్యూసెక్కుల్లో) |
|---|---|---|
| మొదటి ప్రమాద హెచ్చరిక | 43అడుగుల వద్ద | 9,32,288. |
| రెండవ ప్రమాద హెచ్చరిక | 48అడుగులకు | 11,44,645 |
| మూడవ ప్రమాద హెచ్చరిక | 53అడుగులు | 14,26,684 |

శనివారం సాయంత్రానికి 35అడుగులకు నీటిమట్టానికి వరదనీరు చేరుకోవడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు, జిల్లా యంత్రాంగం మరింత అప్రమత్తమవుతున్నారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తోన్న వర్షాల కారణంగా ఈ ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో గోదావరి ప్రమాద హెచ్చరికలు జారీ అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.ప్రమాద హెచ్చరికలను ఏ స్థాయి వద్ద జారీ అవుతాయి. ఇప్పటి వరకు గోదావరి భద్రాచలం వద్ద అత్యధిక స్థాయిలకు చేరిన అధికారిక వివరాలు ఇలా ఉన్నాయి.

– భద్రాచలం వద్ద గోదావరి రికార్డు స్థాయిలుః

– 1986లో గోదావరి వరదనీరు భద్రాచలం వద్ద రికార్డుస్థాయిలో 75.60అడుగుల నీటిమట్టానికి చేరుకోవడంతో 27,02 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల అయింది. అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం ఇదే ఇప్పటి వరకు అత్యధిక స్థాయిగా పేర్కొంటున్నారు.

– 2022లో గోదావరి నీటిమట్టం భద్రాచలం వద్ద 71.30 అడుగులకు చేరుకోవడంతో 21,78లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు నివేదికల్లో తెలిపారు.

# వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం, జూలై 20 - ప్రభాతవార్త:

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. స్థానిక కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... వాతావరణంలో జరిగిన మార్పులు వల్ల కొత్తగూడెం నియోజకవర్గ పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఎటువంటి



ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. విద్యుత్, వైద్య, పారిశుధ్య, ఆర్అండ్‌బీ సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలని, అదే విధంగా పోలీస్‌శాఖ, ఫైర్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై పూర్తి సమాచారాన్ని వారికి అందించాలని, ఒక్క ఫోన్ కాల్‌తో మేల్కొని ఈ సమస్యను పరిష్కారం అయ్యేంత వరకు ఫాలోఅప్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు, డీఎంహెచ్‌వో భాస్కర్ నాయక్, డీఈవో వెంకటేశ్వర చారి, డీఎస్పీ రెహమాన్, విద్యుత్ శాఖ డీఈ నందయ్య, ఆర్అండ్‌బీ డీఈ వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామి, పాల్వంచ కమిషనర్ స్వామి, మండలాల తహసీల్దార్లు ఎంపీడీవోలు, ఇరిగేషన్, పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గరిమెళ్లపాడు నర్సరీని సందర్శించిన ఐటీడీఏ పీవో రాహుల్

రుద్రంపూర్, జూలై 20 - ప్రభాతవార్త:

ఐటీడీఏ పరిధిలో నడుస్తున్న గరిమెళ్లపాడు నర్సరీని ఆధునీకరించి వివిధ రకాల పండ్ల మొక్కలు, కూరగాయల మొక్కలను నాటించి నర్సరీని ఇంకా అభివృద్ధి చేయడానికి సంబంధిత అధికారులు ప్రణాళికలు రూపొందించాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. శనివారం గరిమెళ్లపాడు నర్సరీని ఆయన సందర్శించారు. నర్సరీలో ఉన్న ప్రదేశాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రస్తుతం నర్సరీ పెంపకం, పండ్ల తోటల పెంపకం, తీరు బాగానే ఉందని, అయినా ఇంకా 50 శాతం ఖాళీ ప్రదేశం ఖాళీగా ఉన్నందున వివిధ రకాల కూరగాయల తోటలు



వివిధ రకాల పండ్ల తోటలు వేసి వాటి సంరక్షణ బాధ్యత తీసుకొని నర్సరీని అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని అన్నారు. కేవీకే శాస్త్రవేత్తల ద్వారా ఏఏ విభాగాల్లో ఏ మొక్కలు వేస్తే పెరుగుతాయో వాటికి సంబంధించిన స్థల పరిశీలన చేసి నివేదికలు సమర్పించాలని అన్నారు. ఇంకా నర్సరీని అభివృద్ధినద చేయడానికి రాజమండ్రిలోని కడియం మండలంలో ఉన్న నర్సరీని ఉద్యాన అధికారులు, వ్యవసాయ అధికారి సందర్శించి అక్కడ ఉద్యానవనంలో పండ్ల తోటలు, కూరగాయల తోటలు పండించడానికి ఎటువంటి పద్ధతులు అనుసరిస్తున్నారో తెలుసుకొని అదే విధంగా గరిమెళ్లపాడు నర్సరీ అభివృద్ధి చేయడానికి సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఆయన వెంట ఐటీడీఏ ఉద్యాన అధికారి అశోక్, ఎన్ఆర్ఈజీఎస్ టీఏ నాగరాజు, డీఆర్‌డీఏ ప్లాంటేషన్ మేనేజర్ రాజు, కృష్ణ, కేవీకే శాస్త్రవేత్త శివ పాల్గొన్నారు.

# రైతుబజార్‌కు కావాల్సిన సౌకర్యాలు వెంటనే ఏర్పాటు చేయాలి

**- అధికారులను ఆదేశించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్**

కొత్తగూడెం, జూలై 20 - ప్రభాతవార్త:

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డు కూలీలైన్‌లో ప్రజలకు కావాల్సిన సౌకర్యాలు వెంటనే ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం భారీ వర్షంలో సైతం ఆయన కూలీలైన్, రైతుబజార్‌లను సందర్శించారు. రైతుబజార్‌లో వాటర్ ప్లాంట్, స్ట్రీట్ వెండర్‌లో సీసీ రోడ్డు, రైతుబజార్‌లో వారికి కావాల్సిన సౌకర్యాల గురించి కౌన్సిలర్ బీమా శ్రీవల్లి కలెక్టర్‌కు



విన్నవించారు. ఆయన వెంటనే స్పందించారు. ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు అన్ని చర్యలు తీసుకోవాలని, అధికారులు సమన్వయం పనిచేసి ప్రజల అవసరాలకు అనుగుణంగా విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బీమా శ్రీవల్లి, వార్డు పెద్దలు, రైతుబజార్ కూరగాయల వ్యాపారులు పాల్గొన్నారు.

## ఇకపై ఎస్పీ కార్యాలయంలో ప్రతీ సోమవారం గ్రీవెన్స్‌డే

కొత్తగూడెం క్రైం, జూలై 20 - ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఇకపై ప్రతీ సోమవారం ఉదయం 11 గంటల నుంచి ప్రజలు తమ సమస్యలను తెలుపుకునేందుకు వీలుగా గ్రీవెన్స్‌డే ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ రోహిత్‌రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి నేరుగా తెలుపుకోవడానికి ప్రతీ సోమవారం ఉదయం 11 గంటల నరుంచి ఎస్పీ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గరీబ్‌పేటలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తాం



కొత్తగూడెం, జూలై 20 - ప్రభాతవార్త:

జిల్లాలోని సుజాతనగర్ మండలం గరీబ్‌పేట పంచాయతీ కేంద్రంలో ప్రత్యేక మెడికల్ క్యాంపును నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వివిధ కారణాలతో ఇటీవల గరీబ్‌పేట గ్రామస్తులు చనిపోయారని, వారికి తగిన ఆరోగ్య సౌకర్యాలు కల్పించాలని విన్నవించారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ గరీబ్‌పేట గ్రామస్తులకు ప్రత్యేక మెడికల్ క్యాంపును ఏర్పాటుచేస్తానని తెలిపారు. అనంతరం జేవీవీ నాయకులు మాట్లాడుతూ... అనారోగ్యం, ఇతర కారణాలు సంభవించాయని, అందులో ఏ మానవతా శక్తుల ప్రమేయం లేదని గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రమేష్‌కుమార్ మక్కడ్, రిటైర్డ్ ప్రిన్సిపల్ ఎం.సుబ్బారావు, రిటైర్డ్ హెచ్ఎం వెంకటేశ్వరరావు, సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు, సామాజిక కార్యకర్త రామలక్ష్మీ, జేవీవీ జిల్లా అధ్యక్షుడు కే.వీరభద్రం, మోహన్‌రావులు పాల్గొన్నారు.

## వనమానగర్‌లో జింక ప్రత్యక్షం

రుద్రంపూర్, జూలై 20 - ప్రభాతవార్త:

మండలంలోని వనమానగర్ పంచాయతీలో ఓ జింక దారితప్పి వచ్చింది. అడవిలోకి వెళ్లాల్సింది పోయి దారి తప్పి జాతీయ రహదారిపైకి రాగా గ్రామంలో ఉన్న కుక్కలు జింక వెంటపడ్డాయి. ఇది చూసిన గ్రామస్తులు జింకను కాపాడి అటవీ అధికారులకు సమాచారం అందించారు. అనంతరం విషయాన్ని తెలుసుకున్న అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని వైద్య పరీక్షలు



చేశారు. జింకకు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. అటవీ ప్రాంతంలో జింకను వదిలేశారు. గ్రామస్తులు శ్రీను, రవి, రాజు, గోపాల్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు విజయసాగర్, రాము పాల్గొన్నారు.



## డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాలకు ఘన సన్మానం



*పాల్వంచ టౌన్, జూలై 20 - (ప్రభాతవార్త):* రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా నూతనంగా నియమితులైన డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు డీసీఎంఎస్ పాలకవర్గం ఘనంగా సన్మానించారు. శనివారం ఖమ్మంలోని డీసీఎంఎస్ కార్యాలయంలో కొత్వాల అధ్యక్షతన పాలకవర్గం సమావేశం నిర్వహించారు. డీసీఎంఎస్ అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా మొదటిసారిగా కార్యాలయానికి వచ్చిన కొత్వాలను పాలకవర్గం సభ్యులు సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్లు పరుచూరి రవికుమార్, జక్కుల లక్ష్మయ్య, కంచరవు వెంకటేశ్వర్లు, తోళ్ల కోటయ్య, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ కే.సందీప్, డీసీవో కార్యాలయం అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎండీ ఆసిఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

### కిన్నెరసానిలోకి భారీగా వచ్చి చేరుతున్న వరదనీరు

*పాల్వంచ రూరల్, జూలై 20 - (ప్రభాతవార్త):* మండలంలోని కిన్నెరసాని ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో డ్యాం మొత్తం నిండుకుండను తలపిస్తోంది. డ్యాం పూర్తిస్థాయి నీటి మట్టం 8.4 టీఎంసీలు కాగా డ్యాం ప్రస్తుతం 7 టీఎంసీలకు చేరుకుంది. పూర్తిస్థాయి నీటి మట్టం 407 అడుగులు కాగా ప్రస్తుతం 402.30 అడుగులకు చేరుకుంది. ఇన్‌ఫ్లో 5 వేల క్యూసెక్కులు ఉంది.

## తరగతి గదుల్లోకి వర్షపునీరు



*చంద్రుగొండ, జూలై 20 - (ప్రభాతవార్త):* అధికారుల నిర్లక్ష్యంపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తరగతి గదిలో నిలబడి నిరసన వ్యక్తం చేసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. తిప్పనపల్లి పీఎస్ ముస్లీం కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం కురిసిన వర్షానికి మోకాళ్లలోతు నీరు పాఠశాల ఆవరణతో పాటు తరగతి గదుల్లోకి చేరింది. చేసేదేమీ లేక విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఆ నీటిలోనే నిలబడి నిరసన తెలిపారు. ఇటీవల కురిసిన వానలకు ఇప్పటికే వారికి రెండు రోజులు తరగతి గదిలోని నీరు చేరడం విద్యార్థులు కూర్చునే స్థలం సైతం లేకుండా పోవడంతో తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు మాట్లాడు తూ... అధికారులకు గత ఏడాది నుంచి చెప్పున్నా కానీ పట్టించుకోవడం లేదని, వాన వస్తే పాఠశాలలోకి నీరు రావడం సర్వసాధారణంగా మారిందని, తమ పిల్లలు పాఠాలు వినే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. పాఠశాలలోకి నీరు రాకుండా చూడాలని అన్నారు. గత ఏడాది పాఠశాల మరమ్మతులు చేసిన నాటి నుంచి ఇలా పాఠశాలలోకి నీరు వస్తుందని తల్లిదండ్రులు ఆరోపించారు. పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్‌కు సరైన అవగాహన లేక ఇలా పనులు చేయించారని, మంచిగా ఉన్న పాఠశాలను ఇలా చేశారని, దీనిపై విచారణ చేస్తే వాస్తవాలు బయటకు వస్తాయని తల్లిదండ్రులు విమర్శించారు. త్వరలో కలెక్టర్‌ను కలిసి సదరు ఇంజనీర్‌పై పాఠశాల పరిస్థితిపై ఫిర్యాదు చేస్తామన్నారు.

### పాహణీలపై ఇచ్చిన ఋణాలను మాఫీచేయాలి

*ఆళ్లపల్లి జూలై 20(ప్రభాతవార్త):* ధరణీ పట్టాలు లేని పాహనీలపై ఇచ్చిన ఋణాలను మాఫి చేయండి మండలకేంద్రంలో గత ప్రభుత్వాలు రైతులకు పట్టాలు లేకున్నా రైతులుకున్నా మ్యానువల్ పద్ధతిలో వ్యవసాయ భూమి ఉన్న రైతులకు పట్టాలు లేకపోడంతో రేవిన్యూ విఆర్వోలతోమ్యానువల్ పద్ధతిలో పాహనీలు ఆధారంగా బ్యాంకులలో ఋణాలు మంజూరు చేశారని శనివారం రైతులు విలేకర్ల సమావేశంలో తాళ్ళపల్లి వెంకన్న కాసబోయిన వెంకటేశ్వర్లు రేసువెంకన్న వారు మాట్లాడుతూ గతప్రభుత్వాలు మ్యానువల్ పద్ధతులో పాహనీలపై ఇచ్చిన ఋణాలను మాపి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ 2 లక్షల ఋణాల మాపి ప్రకటించిందని పాహనీలపై ఇచ్చిన ఋణాలను కూడా పరిశీలించి ఋణాలను మాపిచేయాలని జిల్లా కలెక్టర్ పరిగణంలోకి తీసుకోని ప్రభుత్వం దృష్టికి తీసుక వెళ్లాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు,

## కళాశాలను సందర్శించిన ఎఐఎస్ఎఫ్ ప్రతినిధి బృందం



*ములకలపల్లి, జూలై 20, (ప్రభాతవార్త):* మండల కేంద్రం ములకలపల్లిలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎఐఎస్ఎఫ్ ప్రతినిధి బృందం సందర్శించింది. ఈ నేపధ్యంలో కళాశాలలో పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వి అజిత్ మాట్లాడుతూ ఈ కళాశాలకు దాదాపు 40 గ్రామాలకు చెందిన విద్యార్థులు వస్తుంటారని కాని వారికి సరైన రవాణా మార్గం లేక, ఇతర సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కావున బాల బాలికలకు పోస్టుమెట్రిక్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నవీన్, ప్రభాస్, రవి, కల్యాణి, యామిని, కావ్య, బిందు తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికీ బేషరతుగా రుణమాఫీ చేయాలి



*పాల్వంచ, జూలై 20 - (ప్రభాతవార్త):* రాష్ట్రంలో వ్యవసాయ రుణం తీసుకున్న ప్రతీ రైతుకు బేషరతుగా రుణమాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు చంద్ర నరేంద్రకుమార్ అధ్యక్షతన పాల్వంచలోని సీఆర్ భవన్ సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీని బ్యాంకుల్లో రుణం తీసుకున్న ప్రతీ రైతుకు వర్తింపజేయాలని ఆయన కోరారు. అదే విధంగా రాష్ట్రంలో ఉన్న కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు, మంజూరు చేసి వారికి కూడా రుణమాఫీ చేయాలని, రీషెడ్యూల్ చరేసిన రైతులకు కూడా రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు. రైతుబంధు 15 ఎకరాల రైతులకు వర్తింపజేయాలని, ఎరువుల ధరలు తగ్గించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపూరి బ్రహ్మం, రావులపల్లి రవికుమార్, సలిగంటి శ్రీనివాస్, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, గుగులోత్ రాంచందర్, సపావత్ రవికుమార్, బోలోజు వేణు, కోటి, నాగేశ్వరరావు, బానోత్ నెహ్రూ, వాడే లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

### రామచంద్రాపురంలో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలి



*జూలూరుపాడు, జూలై 20 - (ప్రభాతవార్త):* మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో సీసీరోడ్డు, డ్రైనేజీ నిర్మించాలని సీపీఎం మండల కమిటీ సభ్యుడు బానోత్ మధు డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ జలమయం అయ్యాయని, వెంటనే సీసీ రోడ్డు నిర్మించాలని కోరారు. రామచంద్రాపురంలోని డబుల్‌బెడ్‌రూం కాలనీని సందర్శించి వర్షపు నీటితో నిండిన రోడ్లను పరిశీలించారు. అంతర్గత రోడ్లతో పాటు సీసీ రహదారిని నిర్మించాలని, ప్రజల కనీస అవసరాలు పరిగణలోకి తీసుకొని అధికారులు, ప్రజాప్రతినిధులు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వల్లమల్ల చందర్‌రావు, సుగుణ, ఇల్లంగి సీతారాములు, ఈసం నరసింహారావు, తాటి ఇందిర, ముక్తి లక్ష్మీ, ముక్తి రాజులు, బాసు, గోపాల్, మల్లయ్య పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## ప్రమాదకరంగా మాదారం బ్రిడ్జి



*ములకలపల్లి, జూలై 20 (ప్రభాతవార్త):* గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని పాములేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో మాదారం బ్రిడ్జి ప్రమాదకరంగా ఉందని సిపిఐ మండల కార్యదర్శి మహమ్మద్ యూసఫ్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ దమ్మపేట-పాల్వంచ రహదారి మధ్యలో ఉన్న ఈ మాదారం బ్రిడ్జి వద్ద ఇటీవల పోసిన మట్టి కోతకు గురౌతుందని, గండ్లుపడి మొత్తం వాగులో కొట్టుకుపోతుందని అన్నారు. ఈ క్రమంలో ఆర్‌అండ్‌బి రోడ్డు కూడా కొట్టుకుపోయే ప్రమాదం ఉందని కావున ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని అదే విధంగా శాశ్వతంగా పునఃనిర్మించాలని సిపిఐ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరాటి రమేష్, అనుమోలు సాయి, వీరు నాయక్, సాయి, ఇమ్మానియేలు తదితరులు పాల్గొన్నారు.

## రాయల చంద్రశేఖర్‌కు ఘన నివాళులు



*ములకలపల్లి, జూలై 20 (ప్రభాతవార్త):* సిపిఐఎంఎల్ మాస్‌లైన్ కేంద్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్‌కు ఘన నివాళులు అర్పించారు. శనివారం జరిగిన సంస్మరణ సభలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చెల రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షంలు మాట్లాడుతూ కామ్రేడ్ రాయల 50 ఏళ్ళు విప్లవోద్యమంలో ప్రజల కసం ఎనలేని త్యాగాలు చేశారని, ఆయన నమ్మిన సిద్ధాంతం, సోషలిజం కోసం కార్యకర్తలు, ప్రజలు పోరాడాలని అన్నారు. 1975లో ఎమర్జన్సీ కాలంలో రహస్య జీవితం గడిపి పార్టీ ఇచ్చిన పనిలో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో దళాలతో పనిచేస్తూ పోడుభూముల కోసం పోరాటాలు చేశారని అన్నారు. ఎన్నో ఎన్‌కౌంటర్ల నుండి తప్పించుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోకినేపల్లి ప్రభాకర్, అమర్లపూడి రాము, నూపా భాస్కర్, పోతుగంటి లక్ష్మణ్, రాంబాబు, దుర్గమ్మ, కోర్స రామకృష్ణ, గోనెల రమేష్, ఎంపిటిసి మడకం విజయ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి మండల మహిళ అధ్యక్షురాలిగా పార్వతి



*ములకలపల్లి, జూలై 20 (ప్రభాతవార్త):* భారతీయ జనతా పార్టీ ములకలపల్లి మండల మహిళ అధ్యక్షురాలిగా పూసుగూడెం గ్రామానికి చెందిన తేజావత్ పార్వతి నియామకం కాబడ్డారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జిల్లా అధ్యక్షులు కెవి రంగా కిరణ్ చేతుల మీదుగా పార్వతి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పార్వతి మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మడివి రవి, పోనిశెట్టి వెంకటేశ్వర్లు, గుగులోత్ శంకర్ నాయక్, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సినిమా హాల్ కూడలిలో రింగు ఏర్పాటు అయ్యేనా?



బోనకల్, జులై 20, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వైరా-జగ్గయ్యపేట ప్రధాన రహదారి అయిన శ్రీ దుర్గా పిక్చర్ ప్యాలెస్ నందు ఉన్న కూడలిలో రింగు ఏర్పాటు అయ్యేనా అని గ్రామస్తులు అంటున్నారు. ప్రతిరోజు బాగా రద్దీగా ఉండే ప్రదేశం ఇది. ఈ ప్రధాన రహదారిపై రద్దీగా ఉండే ప్రదేశంలో వాహనదారులు అతివేగంగా పరిమితికి మించి వాహనాలు నడుపుతున్నారు. ఈ సెంటర్‌లో 50 అడుగుల దూరంలో గ్రామ పంచాయతీ కార్యాలయం, ఎస్‌బిఐ బ్యాంకు ఉంది. ఎప్పుడూ ఆ ప్రదేశం రద్దీగా ఉంటుంది. అదేవిధంగా ఈ కూడలిలో ఓ సూపర్ మార్కెట్, హోటళ్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చెక్‌పోస్టులు, చిరు వ్యాపారులు కూడా ఉంటారు. వీటితో ఈ కూడలి రాత్రనక, పగలనక రద్దీగా కనిపిస్తుంది.

అక్కడ రింగు ఏర్పాటు చేయని పక్షంలో ఆర్అండ్‌బి స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయి. అధికారులు కూడా చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. మధిర నియోజకవర్గ శాసన సభ్యులు, డిప్యూటీ సిఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో భట్టి విక్రమార్క ప్రభుత్వ విప్‌గా ఉన్నపుడు ఫ్లైఓవర్‌ను మండల కేంద్రంలో నిర్మించడానికి ప్రభుత్వంపై ఎన్నో ఒత్తిడులు చేసి ఫ్లై ఓవర్ ఏర్పాటు చేయించారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఫ్లై ఓవర్ గురించి గాని సినిమా హాల్ సెంటర్‌లో రింగ్ ఏర్పాటు గురించి గాని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఎవరూ పట్టించుకోలేదని స్థానికులు అంటున్నారు. ఇపుడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని, ఈ రింగు ఏర్పాటు డిప్యూటీ సిఎం భట్టితోనే సాధ్యమని ప్రజలు అంటున్నారు. ఈ కూడలి రద్దీగా ఉండే ప్రదేశం కావడంతో అతివేగంగా వస్తున్న వాహనాలతో ప్రమాదాలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ ప్రధాన రహదారి గుండా భారీ వాహనాలు భద్రాచలం, రాజమండ్రి వరకు వెళ్తాయి. ప్రజలు ఈ సెంటర్‌కు రావాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రావాల్సి వస్తోంది. గతంలో ఇక్కడ రోడ్డు దాటుతుండగా భారీ ప్రమాదం జరిగి ఓ వ్యక్తి మరణించిన సంఘటన ఉంది. వాహనాదారులు నిర్లక్ష్యంగా, అతివేగంగా వాహనాలు నడుపుతుంటే ప్రజలు భయభ్రాంతులు గురవుతున్నారు. ఈ కూడలిలో ట్రాఫిక్ నిబంధనలు కూడా లేవు. వాహనదారుల వేగానికి బ్రేక్ వేయాలంటే ఈ కూడలిలో రింగ్ ఏర్పాటు చేయాలని మండల వాసులు కోరుతున్నారు.

# ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

చిన్నబీరవల్లి, రాపల్లి వాగును పరిశీలించిన రెవెన్యూ, పోలీసు సిబ్బంది

బోనకల్, జులై 20, ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్నబీరవల్లి, రాపల్లి వెళ్లే వాగును శనివారం బోనకల్ ఎస్ఐ కడగండ్ల మధుబాబు తమ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం కొనసాగుతున్న తుఫాన్ కారణంగా వరద ముంపునకు గురైె ప్రాంతాలను గుర్తించే పనిలో మండల పోలీసు అధికారులు నిమగ్నమై ఉన్నారన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా మండల పరిధిలోని చిన్నబీరవల్లి గ్రామం వద్ద వాగు ప్రవాహ పరిస్థితిని బోనకల్ ఎస్ఐ మధుబాబు పరిశీలించారు. ఈసందర్భంగా గ్రామంలోని రైతులతో సమావేశమై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా తహసీల్దార్, ఎంపిడిఓ అకాల వర్షానికి రాపల్లి,





చిన్నబీరవెల్లి వాగుపై నీళ్లు పారుతున్న విషయాన్ని తెలుసుకుని తమ సిబ్బందితో కలిసి పరిశీలించారు. వాగుకి ఇరువైపులా పంచాయతీ ట్రాక్టర్లు పెట్టి రాకపోకలను నిలిపేశారు. గ్రామస్తులు ఆజాగ్రత్తగా ఉండకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోనకల్ ఎస్ఐ కడగండ్ల మధుబాబు, తహసీల్దార్ అనిశెట్టి పున్నమి చందర్, ఎంపిడిఓ లకావత్ రాజు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్-1 గుగులోత్ లక్ష్మణ్, ఎంపిఓ వ్యాకరణ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, పోలీసు సిబ్బంది, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భారీవర్షాల హెచ్చరికలతో అప్రమత్తమైన యంత్రాంగం

-వైరా,కట్టేరు పరివాహక ప్రాంతాల్లో హెచ్చరికలు జారీ

మధిర,జులై20(ప్రభాతవార్త

రాష్ట్రంలో గడిచిన మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు తోడు మరో రెండురోజులు భారీనుండి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ చేసిన హెచ్చరిక నేపధ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. మధిర,బోనకల్ మండలాల మీదుగా ప్రవహిస్తున్న వైరాఏరు పరివాహక ప్రాంతాలలో, జాలిముడి ప్రాజెక్టు వద్ద, పలువాగుల వద్ద వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల ఎ ి ు ం ్ల ి ్ ు ఇరిగేషన్,రెవెన్యూ,పోలీస్,పంచాయితీరాజ్ యంత్రాంగాలు పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఈప్రాంతాలను సిఐ డి.మధు,రూరల్ ఎస్ఐ లక్ష్మీభార్గవి పరిశీలించి





అధికారులకు పరిస్థితులను వివరించారు.బోనకల్ మండలంలో చినబీరవల్లి ప్రాంతంలో ఎస్ఐ మధుబాబు సిబ్బందితో వాగును పరిశీలించి స్థానిక రైతులకు,ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేసారు. అలాగే ఎర్రుపాలెం మండలంలో గుండా ప్రవహిస్తూ మధిర మండలపరిధిలోని చిలుకూరు వద్ద సంగమం అయ్యే కట్లేరు నదిపరివాహక ప్రాంతాలపై కూడా ఎర్రుపాలెం ఎస్సై వెంకటేష్,అధికారులు దృష్టిసారించారు. ఇప్పటికే ఈరెండు నదులు పూర్తిస్థాయి సామర్ధ్యంతో ప్రవహిస్తున్నాయి. కాగా ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇండ్లనుండి బయటకు రావద్దని, విద్యుత్ స్థంబాలు, ఇండ్లలో ఉపకరణాల వినియోగం వంటి సందర్భాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు, విద్యుత్‌శాఖ ఎడిఇ అనురాధ సూచనలు చేసారు. మధిర పట్టణంలోని మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వరద ఉధృతి నేపధ్యంలో ఇటువైపుగా రాకపోకలను సాగించరాదని, వైరా ఏరులో చేపలవేటకు వెళ్ళరాదని పేర్కొంటూ పట్టణ ఎస్ఐ ఎస్.సంధ్య,మున్సిపల్ కమీషనర్ షఫీఉల్లా హెచ్చరికలతో కూడిన బారికేడ్లను ఏర్పాటుచేసి పర్యవేక్షించారు.

## రేపటినుండి బడి సమయాల్లో మార్పు

మధిర: రాష్ట్రవ్యాప్తంగా ఉన్నత పాఠశాలల్లో తరగతుల నిర్వహణ సమయాల్లో మార్పులు చేసింది. ఇప్పటివరకు ఉ.9.30ని.లకు ప్రారంభమై సాయంత్రం 4.45ని.ల వరకు కొనసాగుతున్న పాఠశాలలు సోమవారం నుండి ఉదయం 9గం.లకు ప్రారంభమై 4.15గం.ల వరకు నడవను న్నాయి. ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలలు యదావిధిగానే నడుస్తాయని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.





మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## సిఎం చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతి అందుకున్న సాయి అలేఖ్య



బోనకల్, జులై 20, ప్రభాతవార్త

యుపిఎస్‌సిలో ఉత్తీర్ణత సాధించి ఆల్ ఇండియా లెవల్‌లో 938వ ర్యాంకు సాధించిన సాయి అలేఖ్యను సిఎం రేవంత్ రెడ్డి అభినందించి రూ.లక్ష ప్రోత్సాహక బహుమతిని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఉన్నత విద్యల్లో రాణించి ఐఎఎస్, ఐపిఎస్ సాధించే యువతను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండదండలు ఉంటాయని తెలిపారు. సాయి అలేఖ్యలాగే యువత ఉన్నత విద్యలో ముందు ఉండాలని అన్నారు. సాయి అలేఖ్య బోనకల్ మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన ప్రకాశరావు కుమార్తె. ఆయన మధిర టౌన్ పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నారు. సాయి అలేఖ్య ఈ ఏడాది యుపిఎస్‌సిలో 938 ర్యాంకు సాధించి అందరి ప్రశంసలు అందుకున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసరమైతే డయల్ 100కు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందండి...

ఎర్రుపాలెం, జూలై 20, ప్రభాతవార్త :



ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది. కావున కాలి నడకన, వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్ళి ప్రమాదాలకు గురి కావద్దని పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారు తున్న రహదారులు, చెరువులు, వాగులు, నదుల వద్ద ఏలాంటి ప్రమాదా లు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి పోలీస్ శాఖ తరుపున 24/7 అందుబాటులో ఉంటాం. ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొం టున్నట్లయితే వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారుచేపట్టే చర్యలకు ప్రజలు సహాకరించాలన్నారు.

## అమ్మ మాట - అంగన్వావాడీ బాట

ఎర్రుపాలెం జూలై 20, ప్రభాతవార్త :

వెంకటాపురం గ్రామం వన్ అంగన్వాడీ సెంటర్ నందు టీచర్ ఉయ్యాల భారతి ఆధ్వర్యంలో అమ్మ మాట - అంగన్వాడీ బాట నిర్వహించారు. గ్రామ పెద్దలు పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ప్రభుత్వం తలపెట్టిన ప్రోగ్రాం మన గ్రామ పెద్దలు సుముక్షంలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం పీఏసీఎస్ ఛైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి, ఆదర్శ పాఠశాల ఛైర్మన్ చెరుకుమల్లి నిర్మల, ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడిపుడి వీరయ్య చౌదరి, గ్రామ పెద్దలు కర్నాటి సుధాకర్ రెడ్డి, మేకల రమేష్, నరాల గోపాల్‌రెడ్డి, గొల్లమందల వెంకటేశ్వరరావు, సెంటర్ టీచర్ గౌరాజు, వరలక్ష్మీ, ఆశా వర్కర్లు, ఎస్కె సునీత, వరలక్ష్మీ పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలి

**-విద్యార్థులతో పనులు చేపిస్తే ఉపేక్షించేది లేదు**

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**





భద్రాచలం, ప్రభాతవార్త : గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదివే గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం, అన్ని రకాల మౌళిక వసతులు సమకూరే విధంగా సంబంధిత ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఐటిడిఏ ప్రాజెక్ట అధికారి బీ.రాహుల్ అన్నారు. శనివారం ఐటిడిఏ సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ శాఖలో పనిచేయుచునన ప్రధానోపాధ్యాయులతో ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులకు సౌకర్యాలు, నాణ్యమైన విద్యపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రస్తుతం నేను ఆకస్మిక తనిఖీలు ఏసిన చోట విద్యార్థుల యొక్క స్టడీ పరంగా చాలా లోపాలు కనిపించాయని, మున్ముందు అటువంటి సమస్యలు రాకుండా చూడాలని, విద్యార్థిని, విద్యార్థులకు మాత్రం తప్పనిసరిగా మెనూ ప్రకారం భోజనం అందించాలని దాంతో పాటు ఉదయం, సాయంత్రం ఇద్దరు ఉపాధ్యాయులతో ప్రత్యేకమైన తరగతులు నిర్వహించాలని అన్నారు. ప్రస్తుతం పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చామని, మైనర్ రిపేర్లు చేయించామని, మేజర్ రిపేర్లు ముందుగా బాలికల పాఠశాలలకు కాంపౌండ్ వాల్, మంచినీటి ట్యాంకులు ఏర్పాటు చేస్తామని అన్నారు. త్వరలో ఏఈలను పంపించి మేజర్ రిపేర్లు ఎక్కడెక్కడ ఉన్నాయో నివేదికలు తెప్పించుకుని పనులు ప్రారంభిస్తామని, పనులు చేసేటప్పుడు హెచ్ఎంలు దగ్గర ఉండి పనులు చేయించుకోవాలన్నారు. పాఠశాలల్లో పిల్లల చేత పనులు చేయించుకుంటున్నారని వార్త కథనాలు వస్తున్నాయని, అందుకు హెచ్ఎంలు కానీ, ఉపాధ్యాయులు కానీ పాఠశాలలో పనిచేసే సిబ్బందితోనే పనులు చేయించాలని, పిల్లల చేత మాత్రం చేయించవద్దని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, ఆహారం పట్ల శ్రద్ధ తీసుకోవాలని, జీసీసీ సరఫరా చేసే వస్తువులనే గుడ్లు కానీ, కూరగాయలు కానీ, ఇతర పండ్లు గాని పిల్లలకు అందించాలని, బయట నుంచి కొనుగోలు చేయకూడదన్నారు. తప్పనిసరిస్థితుల్లో కొనుగోలు చేయాలంటే ఏటీడీవో దృష్టికి తీసుకుని రావాలన్నారు. పాఠశాలల్లోని లైబ్రేరీలు, కంప్యూటర్ రూంలు, సైన్స్ ల్యాబ్లు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, పాఠశాలల్లో పరిశుభ్రత పాటించాలని అన్నారు. హాస్టల్ వార్డెన్లు తప్పనిసరిగా పిల్లలతోనే ఉండి పిల్లలకు సరైన ఆహారం అందుతున్నది లేనిది చూడాలన్నారు. అనంతరం 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివిన పిల్లలకు వారు బాగా చదివి భవిష్యత్తులో ఏం హోదా కోరుకుంటారో అనే సబ్జెక్టుపై పవర్ ప్రజెంటేషన్ ద్వారా సంబంధిత హెచ్ఎంలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఏసీఎంవో రమణయ్య, ఏటీడీవో నరసింహారావు, వివిధ పాఠశాలల హెచ్.ఎంలు పాల్గొన్నారు.



## ఘనంగా ఏపిపి అనిల్‌కి వీడ్కోలు

ఖమ్మం లీగల్, జులై 20, ప్రభాతవార్త: ఖమ్మం రెండవ అదనపు ప్రథమ శ్రేణి కోర్టులో ఏ పిపిగా పనిచేస్తున్న నర్సింగ్ అనిల్‌కుమార్‌ను కొత్తగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు బదిలీ అయినారు. ఈ సందర్భంగా రెండవ అదనపు ప్రథమ శ్రేణి కోర్టు న్యాయమూర్తి ఏపూరి బిందు ప్రియా, న్యాయశాఖ ఉద్యోగులు అనిల్‌కి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రజలకు అందుబాటులో కంట్రోల్ రూం

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో గోదావరి వరదలు క్రమక్రమంగా పెరుగుతున్నందున ముంపునకు గురయ్యే ప్రాంతాలలోని సమస్యలు తెలియజేయడానికి ఐటిడిఏ కార్యాలయంలో భారీ వర్షాలు, వరదలు 2024కు సంబంధించి కంట్రోల్ రూంను ఏర్పాటు చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన గ్రామాలలో వరలలోని వరద ముంపుకు గురయ్యే ప్రజలు ఐటిడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్‌రూంకు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయాలని, అలాగే గ్రామాలలోని ఎవరైనా ప్రజలు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం 7995268352, సబ్ కలెక్టర్ కార్యాలయం 08743-232444,7981219425 వరదల కంట్రోల్ రూంకు నెంబర్లను సంప్రదించాలని కోరారు.



## వరద పట్ల జాగ్రత్తలు పాటించాలి

**-రాష్ట్ర ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : గోదావరి వరదలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా జిల్లా అధికార యంత్రాంగం వరదలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య పేర్కొన్నారు. భద్రాచలం పట్టణంలోకి వరద నీరు రాకుండా కరకట్ట స్లూయిస్‌లను పటిష్ఠంగా ఉంచాలని, మోటార్లు, ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. జిల్లా అధికార యంత్రాంగం గోదావరి పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నిత్యవసర వస్తువులను అందుబాటులో ఉంచాలన్నారు. అదేవిధంగా ఆయ గోదావరి ప్రభావిత ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వివిధ టాబ్లెట్లను సిద్ధం ఉంచుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితులలో అంబులెన్స్‌లను కూడా ఆయా ప్రాంతాలలో ఉంచాలని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితులలో కూడా పశువులను గోదావరి దాటించవద్దని, మనుషులు కూడా వాగులు, వంకలు దాటవద్దని, చేపలు పట్టడానికి వెళ్లడం, ఈతకొట్టడం తదితర వాటిని ఆపివేయాలని కోరారు. ఎంతటి పెద్ద వరదలు వచ్చినా ప్రజలను అన్ని విధాల ఆదుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఎవరూ కూడా భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు.

# భారీ వర్షాలకు ఉప్పొంగిన చిన్న, పెద్ద గుబ్బల మంగీవాగులు



**-పెద్దనల్లబెల్లి, కే.లక్ష్మీపురం గ్రామాల మధ్య ప్రధాన రహదారిపైకి వరద నీరు**

**-సంగెం గ్రామాన్ని సందర్శించిన దుమ్ముగూడెం మండల అధికారులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు, సమీప ఛత్తీస్‌ఘడ్‌లో కురుస్తున్న వర్షాలకు దుమ్ముగూడెం మండలంలోని అనేకవాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. మండల పరిధిలోని చిన్న గుబ్బల మంగీ, పెద్దగుబ్బలమంగీ ప్రాజెక్టులోకి భారీ వరద నీరు చేరడంతో అలుగు పోసుకుని వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో వరద నీరు పెద్దనల్లబెల్లి - కే.లక్ష్మీపురం గ్రామాల మధ్య ప్రధాన రహదారిపైకి చేరడంతో ఆయా గ్రామాల ప్రజలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చిన్నగుబ్బలమంగీ, పెద్దగుబ్బలమంగీ వాగుల మధ్యలో ఉన్న సంగెం గ్రామాన్ని వరద నీరు చుట్టుముట్టడంతో ఆ గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న దుమ్ముగూడెం మండల



తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో ముత్యాలరావు, సీఐ అశోక్, ఇరిగేషన్ అధికారులు సంగెం గ్రామాన్ని సందర్శించి అక్కడ వరద పరిస్థితిని సమీక్షించారు. శనివారం సాయంత్రం వాగుల్లోని వరద తగ్గుముఖం పట్టడంతో ఊపిరి పీల్చు కున్నారు. ఆయా గ్రామాల ప్రజలందరూ సురక్షితంగానే ఉండడంతో వర్షాలు, వరద లు పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్య వసర పరిస్థితుల్లో మండల అధికారులను సంప్రదించాలని వారు ఆ గ్రామప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా .. చిన్నగుబ్బల మంగీ, పెద్ద గుబ్బలమంగీ వాగులు పొంగులు పొంగడంతో సంగెం వద్ద ఉన్న బ్రిడ్జిపైకి వరద నీరు చేరింది. అలాగే దుమ్ముగూడెం మండలంలోని అనేక గ్రామాల్లోని వర్షపు నీరు చేరడంతో పలు చెరువుల నిండాయి. వర్షాలు వరదలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# శ్రీ చైతన్య టెక్నో రెడ్ కలర్స్‌డే వేడుకలు

ఖమ్మం విద్యావిభాగం, జులై 20, ప్రభాతవార్త:



ఖమ్మం స్థానిక మామిళ్లగూడెంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్ ప్రీ ప్రైమరీ విద్యార్థిని, విద్యార్థులతో రెడ్ కలర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలందరూ రెడ్ కలర్ దుస్తులు వేసుకొని అందర్నీ ఆకర్షించారు. అంతే కాకుండా రెడ్ కలర్ సంబంధించిన వివిధ వస్తువులన్నీ ప్రదర్శించారు. రెడ్ కలర్‌కి సంబంధించిన ఆక్టివిటీస్ పిల్లలతో చేయించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లలకి కలర్ యొక్క ప్రత్యేకతలు తెలుస్తాయని, ఇటువంటి వేడుకలు ఎంత విజ్ఞానాన్ని అందిస్తాయని, పాఠశాల ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్స్ శ్రీవిద్య తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ, పిపిటి కోఆర్డినేటర్ గౌతమి, పిపిటి ఇంచార్జ్ గీత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేడు గురుపౌర్ణమి వేడుకలు



## వ్యాసమహర్షి జన్మదినం

**ఖమ్మం కల్చరల్, జూలై20 ప్రభాతవార్త :**

ఆషాడ పౌర్ణమి నాడు గురుపూర్ణిమగా ,వ్యాస పూర్ణిమగా జరుపుకుంటారు. .మనకి జ్ఞానాన్ని అందించి ..ఏది మంచో ,ఏది చెడో చెప్పే వారు గురువులు. అలాంటి గురువులని పూజించడం కోసం నిర్ణయించిన తిధి ఆషాడ శుద్ద పూర్ణిమ. చతుర్వేదాలను ,పంచమ వేదంగా పేరు తెచ్చుకున్న మహాభారతాన్ని మనకందించిన వ్యాస భగవానుడు జన్మించిన రోజును వ్యాస పూర్ణిమ ,గురుపూర్ణిమగా పాటిస్తున్నారు. అష్టాదశ పురాణాలు, మరెన్నో ఇతిహాసాలను మనకు ప్రసాదించి లోకాలకు గురువుగా ప్రసిద్ధి చెందాడు వ్యాస భగవానుడు .ఇతడు పరావర మహర్షి, సత్యవతి దంపతులకు జన్మించాడు. పుట్టుకతో నలుపురంగులో ఉండడంతో క్రిష్ణ ద్వైపాయనుడు అని నామకరణం చేశారు. పుట్టిన వెంటనే తల్లి అనుమతి తీసుకుని తపోవనానికి వెళ్లిపోయాడు .ఇతనికి బాదరాయణుడు, క్రిష్ణుడు అనే పేర్లు ఉన్నాయి. ఇక వ్యాసుడు అనేది ద్వాపరయుగంలోని ఒక పదవి పేరు ప్రతీ ద్వాపరయుగంలోను ఒక వ్యాసుడు జన్మిస్తాడు. వేదాల్ని నాలుగు భాగాలుగా విభజించి క్రిష్ణ ద్వైపాయనుడు, వేద వ్యాసుడుగా మారాడు. వేదాలను సంకలనం చేసి నాలుగు వేదాలను తన శిష్యులకు బోధించి వారిచే ప్రచారం చేయించాడు .శిష్యుల్లో రుగ్వేదం పైలునికి యజుర్వేదం వైశంపాయునికి ,సామవేదం జైమినికి, అధర్వణ వేదం సుమంతునికి బోధించాడు. వేదాల్లోని సారాలను పదిమందికి చేరేలా చేసి సమాజంలో మంచిని మరింత పెంచడానికి ప్రయత్నించాడు కాబట్టే మనుషులకు గురువయ్యాడు. వ్యాస పూర్ణిమ రోజున 'శంకరం శంకరాచార్యం గోవింద బాదరాయణం సూత్ర భాష్యకృతౌవందే భగవంతౌపున:పున:' శ్లోకాన్ని పఠించి, విష్ణుపురాణం దానమిస్తే అంతా మంచే జరగుతు ందని పండితుల నమ్మకం. పూర్ణచంద్రుడు ఏ విధంగా లోకానికి చల్లని వెన్నెలను ప్రసాదిస్తాడో , ఆ విధంగా సత్యసాక్షాత్కారం పొందిన సద్గురువు తప్తహృదయులకు సాంత్వన చేరూరుస్తాడని గురుపౌర్ణమి సూచిస్తోంది. గురుపౌర్ణమి సందర్భంగా శిష్యులు తమ అధ్యాత్మిక ప్రగతిని సమీక్షించుకుంటూ లోటుపాట్లను సరిదిద్దుకునే ప్రయత్నం చేయాలని ఆశిద్దాం




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

## జైలులోని న్యాయ సహాయ కేంద్రాన్ని వినియోగించుకోండి

**ఖమ్మం లీగల్, జులై 20, ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఖమ్మం జిల్లా కారాగారంలో ఏర్పాటు చేసిన న్యాయ సహాయ కేంద్రాన్ని విచారణ ముద్దాయిలు ఖైదీలు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. చంద్రశేఖర్‌రావు పిలుపునిచ్చారు. శనివారం న్యాయమూర్తి జిల్లా జైలును సందర్శించి విచారణ ఖైదీలతో మాట్లాడారు. ఉచిత న్యాయ సహాయ వివరాలను వారికి వివరించిన న్యాయమూర్తి జైలులో శాశ్వతంగా ఏర్పాటు చేసిన న్యాయ సహాయ కేంద్రం విధులను గురించి వివరించారు. జిల్లా జైలులో శిక్ష అనుభవిస్తున్న ముగ్గురు ఖైదీలకు న్యాయ అంశాలపై శిక్షణ ఇచ్చి వారిని పారా లీగల్ వాలంటీర్లుగా ఈ న్యాయ సహాయ కేంద్రంలో నియమించినట్లు ఆయన తెలిపారు. అంతే కాకుండా ఖమ్మం లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు వారానికి నాలుగు సార్లు జైలును సందర్శించి అవసరమైన వారికి న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ ఏ శ్రీధర్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మామిడి హనుమంతరావు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు చేయూత

### ఉషశ్రీ అధినేత బోడేపూడి నాగేశ్వరరావు


**ఖమ్మం విద్యావిభాగం, జులై 20, ప్రభాతవార్త:**



ఉషశ్రీ ఫెర్టిలైజర్ పెస్టిసైడ్స్ డిస్ట్రిబ్యూటర్ ఆధ్వర్యంలో నగరంలో ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలో 2023-24 విద్యా సంవత్సరానికి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు నగదు పారితోషికం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ రాం బ్రహ్మం పాల్గొని ఉషశ్రీ నాగేశ్వరరావును అభినందించారు. అనం తరం ప్రథమ స్థాయి ఉత్తీర్ణమైన తెలుగు ఇంగ్లీష్ మీడియంలోని విద్యార్థి, విద్యార్థులకు 50వేల నగదు అందించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి, పాఠశాల హెచ్‌ఎం. గాయత్రి, రుడావత్ రమాదేవి, ఆర్. మనోహర్, సివిసిచౌదరి, ఎం. పురు షోత్తం, ఆర్. కృష్ణారావు, సిహెచ్ సుధీర్, గోళ్ల మురళి, రవి పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం

**ఖమ్మం కల్చరల్, జులై 20, ప్రభాతవార్త:**



ఖమ్మం గాంధీచౌక్ శ్రీ వరప్రధాత షిర్డీ సాయి మందిరంలో నిర్వహిస్తున్న గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా శనివారం శ్రీసాయినాధ్ స్వామి వారికి తులసి దళములతో అర్చన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవమును శనివారం వైభవంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణంను తిలకించారు. ఈ కార్యక్రమంలో మందిర చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి అర్వపల్లి నిరంజన్, కోశాధికారి కురువెళ్ల జగన్మోహన్రావు, పొట్టి ప్రసాద్, కాకరపర్తి సూరి, భజన నాగేశ్వరరావు అనేక మంది సాయినాథుని భక్తులు, సభ్యులు పాల్గొన్నారు.



## రెజొనెన్స్ స్కూల్‌లో మెహంది సంబరాలు

**ఖమ్మం విద్యావిభాగం, జులై 20, ప్రభాతవార్త:**

ఖమ్మంలోని శ్రీనివాసనగర్ రెజోనెన్స్ ఉన్నత పాఠశాల లో శనివారం మొహంది వేడుకలు నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయమైన దుస్తులు ధరించి ఆనందోత్సవాలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ నాగేంద్రకుమార్, కరస్పాండెంట్ నీలిమ మాట్లాడుతూ తెలంగాణ విభిన్న సంస్కృతులకు, సాంప్రదాయాలకు కళలకు పుట్టినిల్లు అని వాటిని నేటి తరానికి అందించాలనే ఉద్దేశ్యంలో ఈ సంబరాలు నిర్వహించామన్నారు. ఆషాడమాసంలో గోరింటాకును ఉపయోగించడం మన సంస్కృతులో భాగమని అటువంటి సంస్కృతి, సాంప్రదాయాలకు నేటి తరం చిన్నారులకు అందించడం కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీనియర్ అసిస్టెంట్‌కు ఘన సన్మానం

**క్రైం ఖమ్మం, జులై 20, ప్రభాతవార్త:**



ఖమ్మం పోలీస్ కమీషనర్ కా ర్యాలయంలో జూ నియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు ని ర్వహిస్తున్న పి. రాము, సీనియర్ అ సిస్టెంట్‌గా పదోన్నతి పొంది బదిలీపై 6వ బెటాలియన్‌కు వెళ్తున్న నేపథ్యంలో శనివారం పోలీస్ కార్యాలయంలో శనివారం ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడి షనల్ డిసిపి అడ్మిన్ నరేష్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలు పాటు పోలీస్‌శాఖలోని మినిస్టీయల్ స్టాఫ్ విభాగంలో సీ నియర్ సూపర్నెంట్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొంది న అనంతరం అధ్యాత్మిక కార్యక్రమాలు, సామాజిక దృక్పథం, సేవాదృష్టి, తిరుమల తిరుపతి దేవస్థానానికి ధర్మా చారిగా గత ఐదు సంవత్సరాల నుంచి పనిచేస్తూ దైవ సేవలో ప్రతిష్టాత్మకమైనటువంటి డాక్టరేట్ పొందిన జెఎ స్‌కె తులసీదాస్‌ను కొనియాడారు. కార్యక్రమంలో కార్యాలయ ఏవో అక్తరునీసాబేగం, సెక్షన్ సూపరిండెంట్ జానకీరాం, యాసీన్ షరీఫ్, రాజలక్ష్మి, మినిస్టీయల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## షిరిడి మందిరంలో ఎంపీ వద్దిరాజు ప్రత్యేక పూజలు

**ఖమ్మం కల్చరల్, జులై 20, ప్రభాతవార్త:**



బీఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం గాంధీచౌక్‌లో కొలువైన షిర్డి సాయిబాబా ఆలయాన్ని శనివారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ భక్తకోటికి గురుపూర్ణిమ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు మా గాయత్రి గ్రానైట్స్ కంపెనీ పక్షాన లేదా తన ఎంపీ నిధుల నుంచి సహాయం చేసేందుకు ఎల్లప్పుడూ సిద్దంగా ఉన్నానన్నారు. ఇక్కడ జరుగుతున్న శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవంలో పాల్గొనే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన చెప్పారు. ఈ ఆలయ కమిటి చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు ఆహ్వానం మేరకు పలుమార్లు సందర్శించి పూజ కార్యక్రమంలో పాల్గొనున్నట్లు వారు తెలిపారు. తనతో పాటు భక్తులు వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా మంచి జరగాలని అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతున్ని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రకు వేద పండితులు అశీర్వచనాలు పలికి తీర్ధప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు పాలక మండలి సభ్యులు ఎంపీ వద్దిరాజుకు సాదర స్వాగతం పలికి శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు శీలంశెట్టి వీరభద్రం, యువ నాయకుడు నానబాల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో ఘనంగా వనమహోత్సవం

**ఖమ్మంక్రైం, జులై 20, ప్రభాతవార్త:**



పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో దోహదపడుతుందని పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 75వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈరోజు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో స్కూల్ చైర్‌పర్సన్ నిష్టాశర్మతో కలిసి పోలీస్ కమీషనర్ స్కూల్ మైదానంలో శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులతో మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని, నగరాలు గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంపొందిస్తే జీవ వైవిద్యంలో సమతుల్యత సాధించవచ్చని అన్నారు. కాలుష్యం కారణంగా దెబ్బతింటున్న పర్యావరణానికి రక్షణకవచం ఏర్పడి వాతావరణంలో ఆక్సిజన్ స్థాయి పెంచే మొక్కలను నాటే బాద్యతను ప్రతి ఒక్కరు స్వీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసిపి సుశీల్‌సింగ్, ఆర్‌ఐ కామరాజు, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రాజు, వన మహోత్సవ కార్యక్రమ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.




## ముంపు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు

*పినపాక, జూలై 20, ప్రభాతవార్త*



అల్ప పీడన ప్రభావంతో గత కొద్దిరోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు గోదావరి వరద పెరుగుతున్న నేపథ్యంలో ముంపు ప్రభావిత ప్రాంతాల్లో స్థానిక అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండి సహాయ, పునరావాస చర్యలు చేపట్టాలని డిఎల్పీఓ సుధీర్ కుమార్ ఆదేశించారు. మండలంలో శనివారం ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా గోదావరి వరద ముంపు ప్రాంతాలైన చింతల బయ్యారం, రాయిగూడెం వద్ద గోదావరి వరద పరిస్థితిని ఎంపిడిఓ రామకృష్ణ, తహసీల్దార్ కోట సూర్య నారాయణతో కలిసి పరిశీలించారు. అదేవిధంగా ఎల్చిరెడ్డిపల్లి, ఇ.బయ్యారం గ్రామ సమీపంలోని పెద్దవాగు ప్రవాహాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షానికి వస్తున్న వరదల నేపథ్యంలో అధికారులు తీసుకోవాల్సి న వరద సహాయ చర్యలకు సంబంధించిన సామాగ్రి, ఇతర పరికరాలను సిద్ధం చేసుకోవాలన్నారు. పునరావాస కేంద్రాలకు తాత్కాలిక ఏర్పాట్లు చేయాలని, అవసరమైన నిత్యావసర సరుకులు సిద్ధం చేయాలన్నారు. గోదావరి మొదటి ప్రమాద హెచ్చరిక రాగానే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామని, అవసరమైన బోట్లు, గత ఈతగాళ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపిఓ వెంకటేశ్వరరావు, గ్రామ పంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా వుండాలి

*అశ్వాపురం,జులై20,ప్రభాతవార్త.*



గోదావరి పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా వుండాలని సీఐ జి అశోక్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన తన సిబ్బందితో కలిసి గోదావరి పరీవాహక ప్రాంతాలైన కుమ్మరిగూడెం పాములపల్లి బట్టీలగుంపు అమ్మగారిపల్లి చింతిర్యాల ఆనందాపురం గ్రామాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన అమ్మగారిపల్లి గ్రామస్తులతో మాట్లాడుతూ గత మూడురోజులుగా ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నందున గోదావరి సమీప మరియు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా వుండాలన్నారు.భద్రాచలం వద్ద జారీచేసే హెచ్చరికలను అనుకరిస్తూ ఏ క్షణానైనా సురక్షిత ప్రాంతాలకు వెళ్ళేందుకు సిద్దంగా వుండాలని తెలిపారు.పశువుల కాపరులు గోదావరి వైపు వెళ్ళకూడదని అన్నారు ఎస్సైలు సురేష్ తిరుపతిరావు సిబ్బంది పాల్గొన్నారు.

## రుణమాఫీ రైతన్నల పాలిట వరం

*అశ్వాపురం,జులై20,ప్రభాతవార్త.*



కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ రైతన్నల పాలిట వరమని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఓరుగంటి రమేష్ పేర్కొన్నారు.దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతును రాజును చేయాలని నష్టాలు చవిచూసి అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతన్నల రుణ సంకెళ్ళను తెంచేందుకు ఒకేదఫాలో రుణమాఫీ చేసి అన్నదాతపట్ల ప్రేమ వ్యవసాయంపట్ల నిబద్ధత చూపారని నాటి వైఎస్సార్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో సోనియాగాంధీ రాహుల్‌గాంధీ ఆలోచన ఆదర్శాలకు అనుగుణంగా ఇంకెప్పుడని ఎదురుచూసే నోళ్ళను మూస్తూ కాంగ్రెస్ సర్కారు అందించిన రుణమాఫీ రైతన్నల కళ్ళలో ఆనందం ఉప్పొంగిన రోజుగా అభివర్ణించారు.ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న రేవంత్ సర్కారుకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు మంత్రులు పొంగులేటికి తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు బ్యాగ్స్ స్టేషనరీ కిట్స్ పంపిణీ

*అశ్వాపురం,జులై20,ప్రభాతవార్త.*



హైదరాబాద్‌లోని ఇన్ఫోసిస్ లిమిటెడ్ కంపెనీ సీఎస్ఆర్ యాక్టివిటీ సందర్భంగా సంస్థ నిర్వాహకులు వాసిరెడ్డి వంశీ ఆధ్వర్యంలో శనివారం మిట్టగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బ్యాగ్స్ స్టేషనరీ కిట్స్ అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీపీ ముత్తినేని సుజాత గరికపాటి అంజన్‌రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పువ్వు పుట్టగానే పరిమళిస్తుందనే పెద్దల మాటలను నిజం చేసిన వ్యక్తి వాసిరెడ్డి వంశీయని మిట్టగూడెంలో పుట్టి పెరిగిన ఆయన ఉన్నత విద్యలను అభ్యసించి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తనవంతు సాయంగా బ్యాగ్స్ స్టేషనరీ కిట్స్ అందజేయడం శుభ పరిమాణమన్నారు.మిట్టగూడెం పాఠశాలలోనే చదివిన ఎంపీపీ ముత్తినేని సుజాత మాట్లాడుతూ పాఠశాల ప్రహారీ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానన్నారు.వాసిరెడ్డి వంశీ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రధానోపాధ్యాయుడు వీరస్వామి సిబ్బంది భాస్కరరావు వనజ ఎండి నూర్నిషా విజయకుమారి అనురాధ కవిత మాధురి శ్రీలత వెంకటరామయ్య జయమ్మ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు క్రమశిక్షణగా ముందుకు నడవాలి

**- పవన్‌కళ్యాణ్ అభిమానకమిటీల ఏర్పాటు, సభ్యత్వ నమోదు చేయాలి**

**- పినపాక పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ అభిమానసంఘం గౌరవ అధ్యక్షులు బేతంచర్ల**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 20 :*



పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ అభిమానులు ప్రతిఒక్కరు క్రమశిక్షణతో సంఘాన్ని ముందుకు నడిపించాలని, నూతన కమిటీల ఏర్పాటుతో పాటు సభ్యత్వ నమోదు చేయాలని పినపాక నియోజకవర్గ పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ అభిమానసంఘం గౌరవ అధ్యక్షులు బేతంచర్ల వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు పట్టణంలోని వేణురెస్టారెంట్ నందు పినపాక నియోజకవర్గ స్థాయి పవర్‌స్టార్ అభిమానుల సమావేశాన్ని నిర్వహించారు. భవిష్యత్ కార్యాచరణపై ప్రణాళిక సిద్ధం చేసుకొని గ్రామస్థాయి నుంచి మండలస్థాయి వరకు కమిటీలు వేయాలన్నారు. ప్రతి గ్రామం నుంచి సభ్యత్వనమోదు చేయాలని, భవిష్యత్తులో పవన్‌కళ్యాణ్ తెలంగాణాలో పోటీచేసేందుకు అడుగులు వేస్తున్నారన్నారు. అభిమానులు పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కులమత విభేదాలు లేకుండా సేవాకార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సురేంద్రపటేల్, బత్తుల అనిల్‌కుమార్, ప్రదీప్‌కుమార్, యుగంధర్, బండ్ల బాలయ్య, నర్సింహం, పవన్‌కళ్యాణ్ అభిమానులు, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మమాట

**- ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 20 :*



మణుగూరు మండల కేంద్రంలోని ఆదర్శనగర్ నందు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం అమ్మమాట–అంగన్వాడీల బాట అవగాహన ర్యాలీని నిర్వహించారు. తల్లిదండ్రులు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బి.శ్యామల, పి.స్వరూపారాణి, ధనలక్ష్మి, సుజాత, ఏఎన్ఎం అరుణ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో ఎడతెరిపిలేని వాన

**- లోతట్టు ప్రాంతాలు జలమయం**

**- పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు**

**- పంటపొలాల్లో భారీగాచేరిన వర్షపునీరు**

**- మణుగూరు ఏరియా సింగరేణి ఓసీ క్వారీల్లో భారీగా చేరిన వర్షపునీరు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 20 :*



మణుగూరు మండలంలో ఎడతెరిపిలేకుండా వానకురుస్తుంది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. మండలంలోని పలు ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. మండలంతో పాటు మణుగూరు మున్సిపాలిటీలోని అంతర్గతరోడ్లపై వరదనీరు ప్రవహిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా ఇండ్లలోని వరదనీరు రావడంతో ప్రజలు అవస్తలు పడ్డారు. మణుగూరు–భద్రాచలం, మణుగూరు–ఏటూరునాగారం రహదారులపై భారీగా వర్షపునీరు ప్రవహిస్తుండడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంకలు పొంగిప్రవహిస్తున్నాయని, వాటిని దాటే ప్రయత్నం చేయవద్దని అధికారులు సూచించారు. అధికారులు లోతట్టు ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తూ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. ఏ సమస్య వచ్చినా వెంటనే సమాచారం అందించాలని కోరారు. సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో భారీ వర్షం కురవడంతో బొగ్గు ఉత్పత్తికి, ఓబీ వెలికితీతకు అంతరాయం ఏర్పడింది. రోడ్లన్నీ బురదమయం కావడంతో ఎక్కడికక్కడ యంత్రాలు నిలిచిపోయాయి. ఓసీ క్వారీల్లో చేరిన నీటిని ఎప్పటికప్పుడు సింగరేణి అధికారులు మోటార్ల ద్వారా బయటికి పంపుతున్నారు. నిల్వ ఉన్న బొగ్గును సరఫరాచేస్తున్నట్లు ఏరియా అధికారులు తెలిపారు.

## మిర్చిలారీ పట్టుకున్న పోలీసులు

**- నలుగురు అరెస్ట్, ఒక కారు స్వాధీనం**

**- మణుగూరు సీఐ సతీష్‌కుమార్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 20 :*



మిర్చిలోడు లారీని అపహరించిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి ఒక కారు, రూ.13లక్షల విలువగల మిర్చి బస్తాలను స్వాధీనం చేసుకున్నట్లు మణుగూరు సీఐ సతీష్‌కుమార్ తెలిపారు. ఆయన శనివారం విలేకరులకు వివరాలు వెల్లడించారు. ప్రకాశం, కృష్ణ, కోనసీమ, భద్రాద్రి జిల్లాలకు చెందిన నలుగురు వ్యక్తులు ముఠాగా ఏర్పడి గుంటూరు నుంచి పాట్నా వెళుతున్న మిర్చిలోడు లారీని ఏలూరు వద్ద డ్రైవర్‌ను దింపేసి మిర్చిలోడు లారీని మణుగూరు మండలం కమలాపురం గ్రామానికి ఎత్తుకొచ్చారు. శనివారం కమలాపురం గ్రామంలో అనుమానాస్పదంగా మిర్చిలోడుతో ఉన్న ఒక లారీతో పాటు నలుగురు వ్యక్తులు కారులో కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించడం జరిగిందన్నారు. గుంటూరు నుంచి పాట్నా వెళుతున్న మిర్చిలోడు లారీని ఏలూరు బైపాస్‌రోడ్డు వద్ద డ్రైవర్‌ను బెదిరించి దింపేసి దొంగతనంగా లారీని తీసుకువచ్చారన్నారు. ఈ లారీ చోరీకి గురైనట్లు భీమడోలు పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసు నమోదైందని, మిర్చిలోడు లారీ, కారు, నలుగురు వ్యక్తులను భీమడోలు పోలీసులకు అప్పగించడం జరిగిందన్నారు. మిర్చిలోడు విలువ సుమారు రూ.13లక్షలు ఉంటుందని ఆయన తెలిపారు. సమావేశంలో ఎస్సై రంజిత్ పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల బదిలీలను నిలిపివేయాలి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు పురపాలకంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల బదిలీలను వెంటనే నిలిపివేయాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్‌కు విజ్ఞప్తి చేశారు. శనివారం టిపియుడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్ షావలి, కార్మికులతో కలిసి కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ఎక్కడా పురపాలక పారిశుద్ధ్య కార్మికుల బదిలీలు చేపట్టలేదని కేవలం ఇల్లెందులోనే పిహెచ్ వర్కర్స్‌ను కొత్తగూడెం బదిలీ చేస్తూ ఉత్తర్వ్యులు ఇవ్వడం



జరిగిందన్నారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి పారిశుద్ధ్య పనులు చేపట్టారని రాష్ట్రంలోనే ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా గుర్తింపు పొంది పారితోషకం పొందిన కార్మికులను హఠాత్తుగా కొత్తగూడెం ట్రాన్స్‌ఫర్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. కార్మికులు అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతున్నారని అంతే కాకుండా వారిమీద ఆధారపడి ఉన్న తల్లిదండ్రులు, అత్తామామలను సైతం సాకే బాధ్యతతో రోజు విధులు నిర్వహిస్తూ కష్టతరమైన పారిశుద్ధ్య పనుల్లో పాల్గొంటున్నారని అన్నారు. కార్మికుల పరిస్థితులను అర్థం చేసుకుని బదిలీ ఉత్తర్వ్యులను వెంటనే నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన కలెక్టర్ బదిలీ విషయంను పరిశీలిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్ అంజద్, పిహెచ్ వర్కర్లు లక్ష్మణ్; విక్రమ్, రాణి, రమణ, దుర్గా, యశోద, బాలరాజు, సిద్దంకి, ఎంకన్న పాల్గొన్నారు.




# ఆగని వర్షం..తడిసిముద్దైన పట్టణం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షంతో ఇల్లెందు ప్రాంతమంతా తడిసిముద్దైంది. గురువారం నుంచి ఎడతెరిపిలేని వర్షంతో పట్టణంలోని వార్డులు, ప్రధాన రహదారులు చిత్తడిగా మారిపోయాయి. వర్షం కారణంగా ముఖ్యంగా చిరువ్యాపారులు, వ్యాపార సముదాయాల, రోజువారీ కూలీలు ఇళ్లకే పరిమితమయ్యారు. వర్షం వల్ల ప్రజలు సైతం బయటకు వచ్చేందుకు విముకత చూపుతుండటంతో పట్టణంలోని పలుదుకాణాలు సైతం తెరుచుకోవడం లేదు. ఇల్లెందు పట్టణంలోని ప్రధాన వ్యాపార కేంద్రమైన ఆమ్‌బజార్ సైతం నిర్మానుష్యంగా మారింది. వర్షాభావ ప్రభావంతో ప్రజల విషజ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలలో రోగుల తాకిడి విపరీతంగా పెరుగుతోంది. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. విరామం లేకుండా కురుస్తున్న వర్షంతో సింగరేణి ఉపరితలగనుల్లో భారీగా వరద నీరు చేరడంతో బొగ్గు ఉత్పత్తికి సైతం తీవ్ర



ఆటంకం ఏర్పడింది. వర్షం నిలిస్తేనే తప్ప బొగ్గు ఉత్పత్తి సాధ్యమవుతుందని అధికారులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా ఆదివారమైనా వరుణ దేవుడు కరుణించి నెమ్మదిస్తాడో లేదోనని దినసరి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వర్షాల వల్ల సమస్యలుంటే మా దృష్టికి తీసుకురండి

## -వార్డులలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్, ఛైర్మెన్

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల పట్టణంలోని వార్డులలో ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిశీలించి పరిష్కరిస్తామని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ యాదగిరి అన్నారు. శనివారం ఇల్లెందు



పట్టణంలోని 2, 15, 18వార్డులలో వారు పర్యటించి నేరుగా ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల వల్ల ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. వర్షాల వల్ల ఇల్లెందు పురపాలకం పరిధిలో ఎక్కడా తీవ్ర ఇబ్బందులు లేవని ఉన్న చిన్నపాటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కటకం పద్మావతి, పాబోలు స్వాతి, చీమల సుజాత, సయ్యద్ ఆజాం, మున్సిపల్ మేనేజర్ అంకుశ్‌షావలి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాధాకృష్ణ, వార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పోయిన ఫోన్‌ను వెతికిమరీ అప్పగించారు

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: ఇల్లెందుకు చెందిన దాసరి విజయ్ అనే వ్యక్తి ఈ నెల 3వ తేదీన తన ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. పోయిన ఫోన్‌కు సంబంధించి సీఈఐఆర్ పోర్టల్ నందు ఆన్లైన్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంకే ముంది మన పోలీసుల తామేమి తక్కువ కాదని వెంటనే పోయిన ఫోన్ ఆచూకీ కోసం గాలింపు మొదలు పెట్టారు. విజయ్ పోగొట్టుకున్న పోకో ఎం6 ఫోను



వెతికిమరీ పట్టుకుని శనివారం బాధితుడు దాసరి విజయ్‌కి ఇల్లెందు పోలీస్ స్టేషన్‌లో సిఐ బత్తుల సత్యనారాయణ, సిబ్బంది అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సెల్ ఫోన్ వినియోగదారులు సెల్ ఫోన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా తమ ఫోన్‌ను పోగొట్టుకుంటే వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఆన్‌లైన్ చేసుకోవాలని సూచించారు. తన ఫోన్‌ను తిరిగి అప్పగించిన పోలీసులకు బాధితుడు కృతజ్ఞతలను తెలియజేశారు.

# ఏరుగట్లలో అమ్మ బాట - అంగన్‌వాడీ బాట

పెనుబల్లి, జూలై 20, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న అమ్మ మాట, అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని ఏరుగట్ల పరిధిలో అంగన్‌వాడీ టీచర్లు అమ్మ బాట, అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడబ్ల్యూటిలు, ఏడబ్ల్యూహెచ్‌లు, కౌమార బాలికలు, ఎస్‌హెచ్‌జిలతో ర్యాలీ నిర్వహించడం, గ్రామస్థులు, పాఠశాల ఉపాధ్యాయులు, యువతి స్వచ్ఛంద సంస్థలు, తల్లిదండ్రులు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించడం, బాలికల కోసం గ్రామ స్థాయిలో ఎల్ఎంఎస్‌సి సభ్యులు, విఓ / ఎస్‌హెచ్‌జి, గ్రామంలోని ఇతర ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి. మురళి, ఉపాధ్యాయులు టి. మురళీకృష్ణ, బి. నర్సింహారావు, ఉద్దేన్ నాయక్, కె. వెంకటేశ్వర్లు, విఓలు సిహెచ్. నాగమణి, వార్డు నెంబర్లు బూసి



నర్సింహారావు, పద్దం వరలక్ష్మి, రావూరి రజని, కోట రామయ్య, అంగన్‌వాడీ టీచర్లు వి. సుశీల, యం. రాఘవమ్మ, ఆయాలు కె. కృష్ణవేణి, ఆర్. ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు బ్యాంక్ అకౌంట్‌లను కలిగి ఉండాలి



గుండాల, ప్రభాతవార్త: ప్రతి మహిళా బ్యాంక్ అకౌంట్‌ను కలిగి ఉండాలని బ్యాంక్ అకౌంట్ వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని స్టేట్ ఫైనాన్సియల్ ఇంక్లూసన్ కో-ఆర్డినేటర్ మధుసూదన్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ రామిరెడ్డి అన్నారు. గుండాలలోని డీఆర్‌డీఏ, ఐకేపీ ఆస్పిరేషన్ ప్రోగ్రాంపై వెలుగు కార్యాలయంలో మహిళలతో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు బ్యాంక్ అకౌంట్‌లతో పాటు ప్రమాద భీమాను కలిగి ఉండాలని విజ్ఞప్తి చేశారు. ప్రమాద భీమా కలిగి ఉండటం వల్ల అనుకోని ప్రమాదం ఏదైనా సంభవిస్తే లాభాలను వారికి వివరించారు. అలాగే ప్రమాద భీమా లేకపోవడం వల్ల వచ్చే నష్టాలను సైతం మహిళలకు క్లుప్తంగా తెలియజేశారు. అదే విధంగా మహిళలు బ్యాంక్ అకౌంట్‌లను కలిగి ఉండాలని బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు ప్రతి నెల సమావేశాలను ఏర్పాటు చేసుకుంటూ స్త్రీనిధి రుణాల ద్వారా ఆర్థిక పురోభివృద్ధిని సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాం మేనేజర్ నవనీత్, ఏపీఎం వినోద్‌క్రాంతి, సిసిలు కోటేశ్వర్‌రావు, బక్కయ్య, అకౌంటెంట్ సుశీల, ఎహెచ్‌జీ, సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న హెచ్‌ఎంకు ఘనంగా సన్మానం



గుండాల, ప్రభాతవార్త: గుండాల మండలం పోతిరెడ్డి గూడెం పాఠశాలలో గడిచిన పదేళ్ల విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న హెచ్‌ఎం పద్మను విద్యార్థులు, జడ్పీటీసీ, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో బాగంగా హెచ్‌ఎం పద్మను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా వాగబోయిన రామక్క మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు చక్కటి నడవడిక క్రమశిక్షణను నేర్పించిన హెచ్‌ఎం బదిలీపై వెళ్లడం బాధగా ఉందన్నారు. గడిచిన పదేళ్లలో ఎంతో మంది విద్యార్థులకు తన విద్యాబోధనతో విద్యార్థులను అక్కున చేర్చుకుని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు. పాఠశాలలో నిత్యం విద్యార్థులతో మమేకమై వారిని పాఠశాలకు హాజరయ్యేలా చూశారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కౌసల్య, ఛైర్‌పర్సన్ జుజుత, పూకే బాబు, పొట్టయ్య, అలివేందర్, పోతయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో నిండు కుండను తలపిస్తున్న చెరువులు

సత్తుపల్లి, జూలై 20, (ప్రభాతవార్త):
గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలతో సత్తుపల్లి నియోజకవర్గంలోని చెరువులు పూర్తి స్థాయిలో
నిండిపోయి నిండు కుండను తలపిస్తున్నాయి. గత నాలుగు రోజుల నుండి నియోజకవర్గంలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల గతంలో ఎన్నడూ కురవని వర్షం ఈ నాలుగు రోజులలో సత్తుల్లి నియోజకవర్గంలో భారీగా వర్షపాతం నమోదైనట్లు అధికారుల లెక్కల ప్రకారం తెలుస్తుంది. ఈ వర్షాల ప్రభావం మూలంగా నియోజకవర్గంలో రెండు ప్రధాన
జలాశయాలైన బేతుపల్లి పెద్ద చెరువు 16 అడుగుల నీటి సామర్థానికి గాను 17 అడుగులకు చేరుకంది. అదే విధంగా లంకా సాగర్ ప్రాజెక్టు నీటి సామర్థ్యం 65 ఎంసీలు చేరుకోగా 1200 క్యూసెక్కుమీటర్ల నీటిని బయలకు వదులుతున్నారు. బేతుపల్లి పెద్ద చెరువు 17 అడుగులకు నీటి మట్టం చేరుకోగా, 4300 క్యూసెక్కు మీటర్ల నీటిని దిగువ ప్రాంతానికి మరియు 100 క్యూసెక్కు మీటర్ల నీటిని ఎ న్టీఆర్ కెనాల్ ద్వారా వేంసూరు, సత్తుపల్లి



చెరువులకు వదలడం జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 300 చెరువులు నీటితో నిండి జలకళను సంతరించుకున్నాయి. పూర్తి స్థాయిలో నీటి మట్టంతో నిండినటువంటి చెరువులు, కాలువలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ ఆధ్వర్యంలో నీటి పారుదలశాఖ ఈఈ ఎస్. శ్రీనివాస్‌రెడ్డితో పెనుబల్లి, వేంసూరు మండలాల్లోని పలు చెరువులను, కాలువలను పరిశీలించి రైతులకు ఉపయోగ పడే విధంగా వాటికి కావాల్సిన పనులకు ఎస్టిమేషన్‌ను సిద్ధం చేయాల్సిందిగా డా. దయానంద్ సూచించారు. అదే విధంగా లంకా సాగర్, వేంసూరు మండలంలోని అడసర్లపాడు, కోంద్రుపాడు గ్రామాల మధ్యలో ఉన్న కట్టలేరు వాగు బ్రిడ్జిని



మరియు సూరయ్య బంజర్, కోంద్రు పాడు గ్రామాల మధ్యన కాలువ పూడిక తీత పనులు పూర్తి చేయగా, అట్టి కాలవలను కూడా ఆయన పరిశీలించారు. వర్షాల ప్రభావం తీవ్రంగా ఉన్న దృష్ట్యా చెరువులు నిండు కుండలా మారి జలకళను తలిపస్తున్నందున దిగువ ప్రాంతాల గ్రామాలకు చెందిన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నీటి పారుదల మరియు రెవెన్యూ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఐబి ఇఇ శ్రీనివాస్‌రెడ్డి, డిఈ మరియన్నలకు డా. మట్టాదయానంద్ సూచించారు. ఆయన వెంట సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు దొడ్డా శ్రీనివాసరావు, చందు, ఎండి. కమల్‌పాషా తదితరులున్నారు.




అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## అధిక వర్షాలతో రైతులు ఆందోళన

దమ్మపేట,ఏజెన్సీ,జూలై,20,(ప్రభాతవార్త ;
గత నాలుగు రోజుల నుండి మండల పరిధిలో కురుస్తున్న అధిక వర్షాలకు రైతులు ఆందోళన చెందుతున్నారు.అధిక వర్షానికి వందల ఎకరాల్లో సాగు చేస్తున్న వరి,మొక్కజొన్న పంటలు దెబ్బతింటాయని మొలకెత్తిన,మొలకెత్తె దశలో ఉన్న పంటలు అధిక వర్షానికి నీట మునిగి కుళ్లిపోతాయని ఆవేదన చెందుతున్నారు.ఇప్పటికే మండలంలో 108.6 మి.మీ.వం పాతం నమోదయింది.ఇలాగే వర్షాలు మరో రెండు రోజులు పడితే సాగు చేయలేని పరిస్థితి నెలకొంటుందని ఆందోళన చెందుతున్నారు.మండలంలో అధికంగా ఉన్న పామాయిల్ 3 సం;రాల మొక్కలు నీటిలో మునిగి ఈవర్షాలకు దెబ్బతినే ప్రమాదం రైతులు అంఒకళన వ్యక్తం చేశారు.

## మొదటి విడతలో 2054 మంది రైతులకు ఋణమాఫీ

దమ్మపేట,ఏజెన్సీ,జూలై,20,(ప్రభాతవార్త ;
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ ; లక్ష లోపు ఋణాలు మెదటి విడతలో మండల పరిధిలోని 2054 మంది రైతులకు ఋణమాఫి లభించిందని ఏవో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.మండలంలోని ఋణమాఫికి అర్హులైన రైతుల జాబితా ప్రభుత్వానికి పంపించటం జరిగిందని అర్హులైన రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మరో విడతలో రుణమాఫి చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఆర్‌డిఓ



అశ్వారావుపేట రూరల్, జూలై 20 (ప్రభాతవార్త):
జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల ఆదేశాల మేరకు కొత్తగూడెం ఆర్‌డిఓ మధు మండలంలోని గుమ్మడవల్లి వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ఈ క్రమంలో వరదలతో దెబ్బతిన్న ఇల్లు, వ్యవసాయ భూములను పరిశీలించారు. వరదలతో నష్టపోయిన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం ద్వారా సహాయం అందుతుందన్నారు. వరదలతో గృహాలు దెబ్బతినగా పశువులు మరణించాయన్నారు. దెబ్బతిన్న గృహాలకు రూ.5200లు, కచ్చా ఇళ్ళకు రూ.3200లు, గుడిసెలకు రూ.4100, పశువుల కొట్టాలకు రూ.2100 చొప్పున ప్రభుత్వ ఆదేశాల మేరకు నష్టపరిహారం కింద రూ.394700లు నిధులు మంజూరి చేసినట్లు తెలిపారు. గుమ్మడవల్లిలో ఎన్‌పిడిసిఎల్ సిబ్బంది ద్వారా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. వరద బాధితులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు.

## పెదవాగు ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యేలు



అశ్వారావుపేట రూరల్, జూలై 20 (ప్రభాతవార్త):
అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు శనివారం మండలంలోని పెదవాగు ప్రాజెక్టు ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పెదవాగు ప్రాజెక్టుకు గండి పడగా ధ్వంసమైన ప్రాజెక్టు కట్టను, ముంపునకు గురైన ప్రజలను, నీటమునిగిన పంట పొలాలను మెచ్చా, తాటిలు పరిశీలించారు. బాధిత రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ అధికారుల అలసత్వం, బాధ్యతా రాహిత్యం వలన పెద్దవాగు ప్రాజెక్టుకు గండి పడిందని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. నష్టపోయిన ప్రతీ ఒక్కరిని ఆదుకోవాలని, ప్రాజెక్టుకు త్వరితగతిన మరమ్మత్తులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## గుబ్బలమంగమ్మ ఆలయానికి రావద్దు

అశ్వారావుపేట రూరల్, జూలై 20 (ప్రభాతవార్త):



గత మూడు రోజులుగా భారీగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో మండల సరిహద్దు ప్రాంతంలో గల శ్రీశ్రీశ్రీ గుబ్బలమంగమ్మ ఆలయానికి వెళ్ళే రహదారులు ధ్వంసమయ్యాయి. అంతే కాకుండా ప్రస్తుతం వర్షాలు పడుతుండటం కారణంగా కొండవాగులు పొంగే అవకాశం ఉందని ఇటువంటి విపత్కర పరిస్థితులలో ఆలయ దర్శనానికి వెళ్ళడం మంచిది కాదని కావున భక్తులు ఎవరూ గుబ్బలమంగమ్మ ఆలయానికి ఎవరూ రావదని ఆలయ కమిటి, అక్కడ పోలీస్‌లు తెలిపారు.

## అమ్మ మాట - అంగన్వాడీ బాటలో అక్షరాభ్యాసం



కామేపల్లి, జూలై 20 (ప్రభాతవార్త):
అమ్మ మాట అంగన్వాడీ బాటను కామేపల్లి హరిజనవాడ అంగన్వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా నూతనంగా కేంద్రంలో చేరిన చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించారు.ఈ నెల 15 నుండి అమ్మ మాట - అంగన్వాడీ బాటను విజయవంతంగా నిర్వహిస్తున్నారు.రెండున్నర సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని అంగన్వాడీ టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ తల్లులను కోరారు.అనంతరం కార్యక్రమం విశిష్టత,ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అదే విధంగా గోపాలపురం అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ ఏర్పుల జ్ఞానమ్మ ఆధ్వర్యంలో అమ్మ మాట – అంగన్వాడీ బాటని పండుగ వాతావరణంలో కోలాహలంగా నిర్వహించారు.నూతనంగా చేరిన



పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు.ఐసీడీఎస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఉషారాణి, ఆశా కార్యకర్త కె.నీల,తల్లులు సీహెచ్ స్వరూప, ఏ.కళ్యాణి, జి.స్వప్న, ఏ.పార్వతి, ఆర్.రాణి, జి.కుమారి, ఈ.కళ్యాణి, వి.సింధు, ఉష, లలిత, తల్లులు, గర్భిణీలు, పిల్లలు, గ్రామస్తులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించిన డిపిఓ



దమ్మపేట, జూలై 20, (ప్రభాతవార్త):
జిల్లా పంచాయతీ అధికారి శనివారం దమ్మపేట మండలంలో పర్యటించారు. ఈ నేపథ్యంలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. పంచాయతీలలో వర్షపు నీరు నిల్వ ఉన్న లోతట్టు ప్రాంతాలను సందర్శించిన ఆయన వర్షపు నీరు బయటకు వెళ్ళటకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో వీధులలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని పారిశుద్ధ్య పనుల్లో ఎటువంటి అలసత్వం వహించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ రమణారావు తదితరులు పాల్గొన్నారు.

**వెంకటరాజాపురంలో రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టు:**
బంగాళఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో గత మూడు రోజులుగా వర్షాలు పడుతున్నాయి. దీనికి తోడు ఈదురు గాలులు వీస్తున్న నేపథ్యంలో ఆకినేపల్లి పంచాయతీ వెంకటరాజాపురంలో రోడ్డుకు అడ్డంగా చెట్టు పడింది. దీంతో స్థానికులు ఇబ్బందులు పడగా గ్రామ పంచాయతీ సిబ్బంది చెట్టును తొలగించారు.

## కరెంట్ షాక్‌కు గురై యువకుడు మృతి

అశ్వారావుపేట రూరల్, జూలై 20 (ప్రభాతవార్త):
కరెంట్ షాక్‌కు గురై యువకుడు మరణించిన సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన చావర్ల మురళి(35) విద్యుత్ మోటర్ మరమ్మత్తులు చేస్తున్న క్రమంలో విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. స్థానికులు వైద్యశాలకు తరలించగా అప్పటికే మురళి ఆయన మరణించినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి రైతుల రుణమాఫీ వర్తింపు

***కారేపలి, జూలై 20, ప్రభాతవార్త :***

అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ వర్తించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆగస్టు 15లోపు రూ. 2లక్షల రుణమాఫీ రైతులకు సమకూరుస్తుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శనివారం పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఎంపీడీవో కార్యాలయంలో మండల తహశీల్దార్ సంపత్‌కుమార్ అధ్యక్షతన 14మంది లబ్దిదారులకు రూ. 14 లక్షల 1624లు కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 6గ్యారంటీ పథకాలు అమలు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వం రైతులకు రూ. లక్ష రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. 10 సంవత్సరాలలో దకాల వారీగా కొద్ది మందికే వర్తించిన ఆ హామీ తీసుకున్న రుణాల వడ్డీలకే సరిపోయిందని అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రూ. 2లక్షలు రుణమాఫీని చేస్తుందని తెలిపారు.



ఎవరైనా రైతులు భూములకు సంబంధించి సర్వే నెంబర్లలో స్వల్ప తేడాలు ఉంటే వాటిని గుర్తించి అందరి రైతులకు రుణమాఫీ వర్తించేలా చూడాలని ఎమ్మార్వో వ్యవసాయ అధికారులకు సూచించారు. ఇకపోతే పోడు భూములకు సంబంధించి బోర్లు వేసుకున్న రైతులకు ఆయా పంచాయితీలలో తీర్మానాల ఆమోదించి విద్యుత్ మోటార్ల ఏర్పాటుకు సహకరించాలని అధికారులను కోరారు. ప్రభుత్వమే విద్యుత్ సౌకర్యంతో పాటు మోటార్లు అందజేస్తుందని గుర్తు చేశారు. రైతులు ఇందిరమ్మ రాజ్యం అందించే క్రమంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రజలు తమకున్న ఇబ్బందులను పరిష్కరించుకునే క్రమంలో అధికారుల వద్దకు వస్తే సమన్వయం పాటించి వాటిని పరిష్కరించే విధంగా ఉండాలని సూచించారు. ఎవరైనా టీఆర్ఎస్ సానుభూతి పరులు ఉంటే స్వచ్ఛందంగా ఈ మండలం నుంచి బదిలీ చేయించుకొని వెళ్ళవచ్చని అన్నారు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి సింగరేణి మండలానికి నీరు అందేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేని ఎంపీపీ మాలోత్ శకుంతల, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, గుగులోతు శ్రీను నాయక్, పద్మ మంగ్య నాయక్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, రాష్ట్ర మహిలా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, అడ్డగోడ ఐలయ్య, ఎమ్మార్వో సంపత్‌కుమార్, ఎంపీ ఇన్‌చార్జి ఎంపీడీవో రమేష్, కారేపల్లి ఎస్సై ఎన్ రాజారాం, ఆరే జార్జ్ ఎంపీవో పర్వీన్‌ఐసర్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్రు నయనాలతో ఆర్మీ జవాన్ అంత్యక్రియలు

***కారేపల్లి, జూలై 20,, ప్రభాతవార్త :***

అనారోగ్యంతో మృతి చెందిన ఆర్మీ జవాన్ తేజావత్ బాలాజీ అంత్యక్రియలు శనివారం స్వగ్రామమైన సింగరేని మండలం భాగ్యనగర్ తండాలో నిర్వహించారు. పారా మిలిటరీ ఇన్స్‌పెక్టర్ జి దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో 10మంది హెడ్ కాన్స్‌స్టేబుల్ , 5గురు కానిస్టేబుల్‌లతో 15మంది జవాన్లు అధికారిక లాంచనాలతో వీడ్కోలు పలికారు. జవాన్ అంత్యక్రియల్లో ప్రజలు అత్యధికంగా పాల్గొని వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భరతమాతకు సేవ చేసిన జవాన్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు. కాగా అంతకు ముందు బాలాజీ మృతదేహాన్ని శనివారం వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేని మండల ఎమ్మార్వో ఎస్ సంపత్‌కుమార్, టీపీసీసీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్,



దేవస్థానం చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ హీరోలాల్ నాయకులు రామ్మూర్తి నాయక్, భీముడు నాయక్, పెద్దబోయిన ఉమాశంకర్, ధరావత్ వినోద్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి ప్రతాఫన, ఎస్సీ అధ్యక్షుడు గోపాల్ నాయక్, మేదరి రాజా, స్థానిక మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి...

***కారేపల్లి, జూలై 20, ప్రభాతవార్త :***

గ్రామాలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, పంచాయితీ కార్యదర్శులకు శనివారం సూచించారు. ఈ సందర్బంగా కారేపల్లిలో పర్యటించిన అయన ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులతో మాట్లాడుతూ... వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇళ్ళల్లో మురికి నీరు నిల్వలు లేకుండా చూడాలన్నారు. డ్రైనేజీలో నీరు పారేలా చర్యలు తీసుకోవడంతో పాటు బ్లీచింగ్ ఫౌడర్ చల్లించాలన్నారు. ప్రజల ఆరోగ్యం కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందని అన్నారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, జబ్బుల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అంతే కాకుండా గ్రామాలలో ప్రజల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని, జబ్బుల బారిన పడిన వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు భూక్యా తిలక్,



కిషోర్, భూక్యా నిరంజన్, సురేష్, ప్రేమ్ నాయక్, యాక లక్ష్మీ, దేవి, అనురాధ, లావణ్య, ఉమా, హమశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## నష్ట నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి





**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

***కొత్తగూడెం, జూలై 20 - ప్రభాతవార్త:***

వర్షాలు, వరదలతో ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సూచించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా, నియోజకవర్గస్థాయి, మండల స్థాయి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఆయన వర్షాలు, వరదలపై సమీక్షించారు. పలు సూచనలు చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు పొంగి అనేక గ్రామాలకు రాకపోకలకు స్తంభించే పరిస్థితి ఏర్పడిందని, యుద్ధ ప్రాతిపదికన పునరుద్దరణ చర్యలు చేపట్టాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని, మున్సిపల్ శాఖ, పంచాయతీరాజ్ శాఖలు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ వైద్యశాలల్లో కావాల్సిన మందులు అందుబాటులో ఉంచాలని, ఆస్పత్రుల్లో విద్యుత్, నీటి సరఫరా, పారిశుధ్యం నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. రోడ్ల వెంట నీరు నిల్వకుండా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్‌స్తంభాలు, వైర్లునేల కూలకుండ ఆరజాగ్రత్తలుతీసుకోవాలని, శిధిలావస్తకు చేరిన స్తంభాల స్థానాల్లో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలనీ, ప్రమాదాలు చోటు చేసుకోకుండా తక్షణమే చెట్లను తొలగించాలని సూచించారు. వర్షాల3 కారణంగా నిర్వాసితులుగా మారిన కుటుంబాలు తలదాచుకునేందుకు అన్ని సౌకర్యాలతో కూడిన పునరావాస కేంద్రాలను సిద్దం చేయాలని కోరారు. విద్యార్థులు రోగాల పాలు కాకుండా ప్రస్తుత విద్యాసంస్థల ప్రాంగణాల్లో పారిశుద్యం మెరుగుపర్చాలని, మరుగుదొడ్లు, స్వచ్ఛమైన తాగునీరు ఏర్పాటు చేయాలని, పిల్లల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో మధు, డీఎస్పీ రెహమాన్, డీఎంహెచ్‌వో భాస్కర్ నాయక్, పీఆర్ ఈఈ శ్రీనివాస్, డీఈవో వెంకటేశ్వరచారీ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## రైల్వే స్టేషన్‌లో సమస్యలపై బీజేపీ నాయకులకు వినతి



***కారేపల్లి, జూలై 20,, ప్రభాతవార్త :***

కారేపల్లి రైల్వే స్టేషన్‌లో నెలకొన్న అనేక సమస్యలపై జిల్లా బీజేపీ సీనియర్ నాయకుల తురక నారాయణ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో బీజేపీ కేంద్ర నాయకులు తాండ్ర వినోదరావు, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డికి వివరించి వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా కారేపల్లి మండల పరిధిలోని కారేపల్లి గాంధీ నగరం పోచారం చీమలపాడు రైల్వే స్టేషన్‌లో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని వారికి వివరించారు. సింగరేణి ప్రాంతం బొగ్గు గనులకు పుట్టిల్లుగా ఉందన్నారు. ఏడాది డిసెంబర్‌లో జరగనున్న సింగరేణి సంస్థ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించేలా చూడాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డిని కోరాలని నారాయణ నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీకి సంబందించిన కారేపల్లి మండల నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే బియ్యం వితరణ


***కారేపల్లి, జూలై 20, ప్రభాతవార్త :***



కారేపల్లి మండలం సూర్యతండా గ్రామానికి చెందిన జర్పల శంకర్ ఇటీవల ప్రమాదవశాత్తు ఫ్యాన్ రెక్కలు తగిలి మృతి చెందారు. స్దానిక కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి మేరకు మృతుడి దశదినకర్మల కోసం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వారి కుటుంబానికి క్వింటా బియ్యం వితరణ చేయగా శనివారం స్దానిక నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యతండా కాంగ్రెస్ నాయకులు ఎంపీటీసీ భూక్యా పార్వతి, మాజీ ఎంపీపీ బానోత్ పద్మావతి, చందావత్ వినోద్, చందావత్ శంకర్, చందావత్ హరిదాస్, ఆంగోత్ రవి, ఠాగూర్, జర్పల రవి, జర్పల నాగు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో అక్షరాభ్యాసం

***కారేపల్లి, జూలై 20, ప్రభాతవార్త :***



మండలంలోని కారేపల్లి అంగన్వాడీ ఆధ్వర్యంలో అమ్మ మాట - అంగన్వాడీ బాటలో శనివారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. బీసీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో తల్లుల సమక్షంలో సరస్వతి దేవి చిత్రపటానిక పూజలు నిర్వమించి చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్బంగా అంగన్వాడీ టీచర్ రఘుపతి మాట్లాడుతూ.... అంగన్వాడీలో ఏలాంటి ఒత్తిడి లేకుండా చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యాభోదన అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నామని, అంగన్వాడీ కేంద్రాలను చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 3సంవత్సరాల నుండి 5సంవత్సరాలలోపు పిల్లలలను తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలలో చేర్చాలని చిన్నారుల తల్లులకు సూచించారు. వారం రోజుల నుండి విద్యార్ధులకు నేర్పిన విద్యా బోధనలు తల్లిదండ్రుల సమక్షంలో సమీక్షించారు. అనంతరం అక్షరాభ్యాసం చేయించిన చిన్నారులతో అక్షరాలను దిద్దించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రఘుపతి, ఆయా శోభ, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పొంగి పొర్లుతున్న లంకాసాగర్ ప్రాజెక్టు





పెనుబల్లి, జులై 20, ప్రభాతవార్త

ఎడతెరపి లేకుండా గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మధ్యతరహా జలాశయమైన లంకాసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతంగా రావడంతో పూర్తి స్థాయి నీటి మట్టం చేరుకుని జలకళతో నిండి ఉంది. శనివారం లంకాసాగర్ ప్రాజెక్టు 16.10 అడుగుల నీటితో 10 అంగుళా మేరా షెట్టర్లపై నీరు ప్రవహిస్తుంది. మండల పరిధిలోని పలు చెరువులు నీటితో నిండి పొంగి పొర్లుతున్నాయి. మండల పరిధిలోని మరో పెద్ద చెరువు అయిన రాథోని చెరువు కూడా పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకుంది.

**ప్రాజెక్టును సందర్శించిన డాక్టర్ మట్టా...**

మండల పరిధిలోగల మధ్య తరహా జలాశాయం లంకాసాగర్ ప్రాజెక్టును రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సందర్శించారు. ఆయకట్టు రైతులతో లంకాసాగర్ ప్రాజెక్టును సందర్శించి వర్షాకాలం ప్రారంభం లోనే వర్షాలు విస్తారంగా పడటంతో పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకుని లంకాసాగర్ ప్రాజెక్టు నిండటం సంతోషం అని దయానంద్ అన్నారు. ఆయకట్టు రైతులందరికీ పంటలు మంచిగా పండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, బెల్లంకొండ వెంకటేశ్వరరా వు, సోమరాజు సీతారామారావు, దొంతు మాధవరావు, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

**సందర్శించిన ఇరిగేషన్ ఉన్నతాధికారులు...**

అధిక వర్షాలతో పొంగి పొర్లుతున్న లంకాసాగర్ ప్రాజెక్టును ఇరిగేషన్ ఉన్నతాధి కారులు శనివారం సందర్శించారు. ఇరిగేషన్ ఎస్ఈ, ఈఈ, డిఈలు తమ క్షేత్ర స్థాయి సిబ్బందితో కలిసి లంకాసాగర్ ప్రాజెక్టుకు వస్తున్న ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమ త్తంగా ఉండాలని, నిత్యం పర్యవేక్షిస్తుండాలని పర్యవేక్షించారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

# ఎన్నికల్లో వ్యతిరేకంగా పని చేసిన వారిని పార్టీలో చేర్చుకోం

**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్ట పని చేయాలి**

**సిఎంఆర్ చెక్కుల పంపిణీలో డా. మట్టా**

సత్తుపల్లి, జూలై 20, ప్రభతవార్త:

గడిచిన ఎన్నికల్లో సత్తుపల్లి నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేసినటువంటి వారిని పార్టీలో చేర్చుకునే ప్ర సక్తే లేదని, కొందరు దొడ్డి దారిన చేరుతున్నారని ఆ విధానం పద్ధతి కాదని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. సత్తుపల్లిలో శనివారం కల్లూరు, వేంసూరు, పెనుబల్లి, తల్లాడ, సత్తుపల్లి మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన 393 మంది లబ్దిదారులకు రూ. 1 కోటి 46 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయా మండల కాంగ్రెస్ నాయకుల ద్వారా లబ్దిదారులకు డా. మట్టా దయానంద్ అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డా. మట్టా దయానంద్ మాట్లాడుతూ గతంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు పార్టీకి పునాదులవంటి వారని, కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కోరుకున్న విధంగానే ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ ప్రజలు కోరుకున్న విధంగానే సేవలందించడానికి సిద్దంగా ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ ఐక్యమత్యంగా ఉండి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కలిసికట్టుగా పని చేయాలని ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే స్థాయిలో చేసే పనిని తప్పకుండా అందరికీ ప నులు చేసి పెడతామని ఎమ్మెల్యే స్థాయి దాటితే జిల్లాలోని మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల దృష్టికి తీసుకెళ్లి పనులు చే యించడానికి సిద్దంగా ఉన్నామని ఈ సంద్భంగా ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నియోజవకర్గంలోని అన్ని గ్రామాల్లో ఏ విధమైన చిన్న చిన్న బేధాభిప్రాయాలున్నా అందరూ కలిసి కట్టుగా పని చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రూ. 2 లక్షల రైతు రుణ మాఫీని గురువారం నుండి అమలు చేయడం జరిగిందని, నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు ఈ సందర్భంగా స ంబరాలు జరుపుకున్నారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అన్ని పథకాలు ప్రజలకు అందిస్తున్నారని ఈ సందర్భంగార దయానంద్ అన్నారు. అనంతరం డా. దయానంద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కార్యకర్తలు, నాయకులు పూలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు, దొడ్డా శ్రీనివాసరావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్, మాజీ ఎంపిపి చల్లారి వెంకటేశ్వరరావు, వినుకొండ కృష్ణ, చందు, కమల్‌పాషా, పింగలి శామ్యుల్, నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు , నాయకులతో పాటు సిఎం సహాయ నిధి లబ్దిదారులు పాల్గొన్నారు.

## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



కల్లూరు, జులై 20, ప్రభాతవార్త

లక్ష రూపాయలు ఋణమాఫీ జరిగినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ కల్లూరు మండలం తూర్పు లోకారం గ్రామ పంచాయితీలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య బంజర నాయకులు కిష్టంశెట్టి ఏడుకొండలు, బందెల రాధాకృష్ణ, పెద్దబోయిన వెంకటేశ్వరరావు, మాడిశెట్టి శ్రీనివాసరావు, వైఎస్సార్, బుర్రి వీరయ్య, తూర్పు లోకారం గ్రామ నాయకులు బంకా వెంకటేశ్వరరావు, పర్ల శ్రీనివాసరావు, వాగదాని బ్రహ్మయ్య, బంక శివ, బంక కుటుంబరావు, రాజమండ్రి రాధాకృష్ణ, బంక అప్పారావు, సూరి, నూతనపాటి వెంకటేశ్వరరావు, మహిళలు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో పుల్లయ్య బంజర వాగు బ్రిడ్జి

కల్లూరు, జులై 20, ప్రభాతవార్త



కల్లూరు మండల పరిధిలోని కల్లూరు నుండి పుల్లయ్య బంజర వాగుపై బ్రిడ్జిని రూ. 5 కోట్ల నిధులకు గత ప్రభుత్వం హడావిడిగా మంజూరు చేసిన విషయం ప్రజలకు తెలిసిందే. ఈ పనులకు సంబంధించిన కాంట్రాక్టు అంచనా విలువలు, టెండర్ అగ్రిమెంట్ చేయనందు వలన పనులు నిలిచిపోయాయి. నిత్యం లోకవరం, పుల్లయ్య బంజర్, తల్లాడకు వాహనాలు తిరుగుతుండటం వలన ఈ వంతెన ఎప్పుడు కూలిపోతుందోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. దీనిపై ప్రభుత్వ ఉద్యోగులు వచ్చే వర్షాకాలం దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు.

## విద్యా సామాగ్రి పంపిణి

కల్లూరు, జులై 20, ప్రభాతవార్త



మండల పరిధిలోని కొర్లగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాధురిల సహకారంతో కొర్లగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్, స్టేషనరీ, బ్యాగ్స్, ప్యాడ్లు, టేబుల్ బుక్స్, డ్రాయింగ్ బుక్స్, పెన్సిళ్ళు, ఎరైజర్స్, షార్ప్‌నర్, కంబాక్స్, స్కేల్స్ సంవత్సరానికి సరిపోను మెటీరియల్ సుమారు రూ. 75 వేలు విలువ చేసే పుస్తకాల మెటిరియల్‌ను ప్రధానోపాధ్యాయులు పత్తిపాటి నివేదిత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ పి. రమాదేవి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరి ఏ. శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు బైరెడ్డి నరసింహారెడ్డి, గవర్నమెంట్ హైస్కూల్ ఉపాధ్యాయులు జే. నాగలక్ష్మి, ఐ. రవిరాజా, పీఈటి వీరరాఘవయ్య, కొర్లగూడెం పాఠశాల హెచ్ఎం ఏ. చక్రవర్తి, ఉపాధ్యాయులు ఎస్. కృష్ణబాబు, సీహెచ్. వీరస్వామి, కె. విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సంవత్సరానికి సరిపోను నోట్ బుక్స్, స్టేషనరీ అందించిన పిఎస్ఆర్ ట్రస్ట్ అధినేతలు పి. శ్రీనివాస్‌రెడ్డి, మాధురిలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఏఐటియుసి నేతల అరెస్టు కు ఖండన



సత్తుపల్లి, జూలై 20, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రాంతం నందు కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా రాజ్ భవన్ ముట్టడికి వెళ్లిన నేతలను అరెస్టు చేయడాన్ని ఏఐటియుసి తీవ్రంగా ఖండించింది. వేలానికి వ్యతిరేకంగా హైదరాబాదులోని రాజ్ భవన్ ముట్టడికి వెళ్లిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సీతారామయ్య, సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, ఆ సంఘం నాయకులు వీరస్వామి, ఘట్టయ్య, శ్రీనివాస్, ఏఐటియుసి సింగరేణి అన్ని బ్రాంచ్ కార్యదర్శులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని సత్తుపల్లి ఏఐటియుసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సత్తుపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు ధారా భీమయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి సూర్యప్రకాష్, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి భరణి, కోశాధికారి దమ్మాలపాటి నర్సింహారావు తదితరులు ఖండించారు. ఈ కార్యక్రమంలో నర్సింహరావు , కిషోర్, కాయితం వెంకటేశ్వర్లు, పేరయ్య పాల్గొన్నారు.

## తల్లాడలో 48 మి.మీటర్ల వర్షపాతం నమోదు

తల్లాడ, జులై 20, ప్రభాతవార్త





తల్లాడ మండలంలో శుక్రవారం నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం 48 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో మిట్టపల్లి వాగు పొంగి ప్రవహిస్తుండగా నూతనకల్, వెంగన్నపేట గ్రామాల మధ్య నూతనంగా నిర్మిస్తున్న కల్వర్టు వరద ఉధృతికి కొట్టుకుపోయింది. దీంతో కాంట్రాక్టర్‌కు లక్షల్లో నష్టం వాటిల్లినట్లు తెలిసింది. మంగాపురం వద్ద కూడా కల్వర్టు పినపాక, వెంకటాపురం గ్రామాల మధ్య ఉన్న వాగు నీరు ఉధృతంగా ప్రవహించడంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలకు కొంత మేరకు అంతరాయం కలిగింది. తల్లాడలోని వెంకట్రామ థియేటర్ సమీపంలో నీరు నిల్వ ఉండి, చెరువును తలపిస్తుండగా విషయం తెలుసుకున్న ఎంపిడిఓ యం చంద్రమౌళి వర్షంలో ప్రదేశం వద్దకు వెళ్ళి జేసిబితో ట్రెంచ్ వేయించారు. అలాగే బిల్లుపాడు, కొత్త వెంకటగిరి గ్రామాల మధ్య కూడా వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో గిర్దావర్ యం. భాస్కర్, ఎఎస్ఓ ఎన్. తిరుపతిరావు, పంచాయితీ కార్యదర్శి సుధారాణి పర్యవేక్షించారు.

# వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





ఆళ్లపల్లి జూలై 20 ప్రభాతవార్త:

మండల అధికారులకు అవగాహన సదస్సు-ఎపిఎస్‌ ఎంపిడీఓ శ్రీనువాస్‌భారి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండలంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ప్రజలకు ఏటువంటి హని జరగకుండా అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎప్‌పిఎస్‌ ఎంపిడిఓ బత్తిన శ్రీనువాస్‌ అన్నారు. శనివారం మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్‌ ఆదేశాల మేరకు భారి వర్షాలు కురుస్తుండటంతో మండలపరిషత్‌ కార్యలయంలో వైద్య.విధ్యుత్‌ రెవిన్యూ పంచాయతీరాజ్‌ పోలీస్‌ శాఖల అధికారులతో అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారి వర్షాలు గ్రామాలలో చుట్టు వాగులు వంకలు జల్లేరు కిన్నెరసాని వాగులు పోంగిపోర్లుతుండటంతో ప్రజలకు అప్రమత్తంగా ఉండేవిదంగా అవగాన కల్పింపి అవసరమైతే టామ్‌టామ్‌ ద్వారా నైనా ప్రజలకు తెలియ జేసి ప్రజలను అప్రమత్తం ఉండేల చూడాలని ముఖ్యంగా విద్యుత్‌ వైద్య పంచాయితీ అధికారులు ఎక్కువగా గ్రామాలలోనే ఉండాలని విద్యుత్‌ ప్రమాదాలు జరకుండా విద్యుత్‌ అధికారులు ప్రజలకు అవగాహ కల్పించాలని వైద్యదికారులు అంటువ్యాదులు ప్రబలకుండా డెంగ్యూ మలేరియా టైఫ్యాడ్‌ వంటి విషజ్వరాలు ప్రబలకుండా హెల్త్‌క్యాంపులు ఎర్పాటుచేయాలని పంచాయితీ కార్యదర్శులు గ్రామాలలో పారిశుద్యం మురికి కాల్వలు తడిచెత్త పొడిచెత్త సేకరణ పైపులీకేజులు వంటి లేకుండా చూడాలని అన్నారు. ప్రతి మంగ్లవారం శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు చేపట్టాలని ఒక్క వారం రోజులు మండలంలో ఉన్న అదికారులు ఆశాలు అంగవాడి టీచర్లు ఏఎన్‌ఎం నర్సులు అందరు పాల్గోనాలని అన్ని గ్రామాలు సందర్శించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో డీటి అనూష వైద్యదికారులు రేవంత్‌ మండల ఆదికారులు పాల్గోన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించండి



నేలకొండపల్లి, జూలై 20 ప్రభాతవార్త:

మంగాపురంతండా లోని ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆగ్రామ మాజీ సర్పంచ్ భూక్య సుధాకర్ డిమాండ్ చేసారు. పాఠశాలలో త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. శనివారం మంగాపురంతండా లోని ప్రభుత్వ జెడ్పీఎస్ఎస్, ప్రైమరీ పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులతో పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. పాఠశాలలోని సమస్యలను తక్షణం పరిష్కరించే విధంగా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. ఈ కార్యక్రమంలో మంగాపురంతండా ప్రభుత్వ జెడ్పీఎస్ఎస్, ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రహదారిపై గుంటలను పూడ్చిన ఎస్ఐ

మధిర,జూలై20(ప్రభాతవార్త



ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలతో మధిర పట్టణంలోని ప్రధాన రహదారిపై పలు ప్రాంతాల్లో ఏర్పడిన గుంటలను పట్టణ ఎస్ఐ ఎన్.సంధ్య స్వయంగా పూడ్చేందుకు చర్యలు చేపట్టి స్వయంగా ఆమెపారపట్టి పనిచేసారు. శనివారం మధిర పట్టణంలోని ఎస్సీ కాలనీ సమీపంలో రహదారిపై ఏర్పడిన గుంటల్లో వర్షం నీరుచేరి కనిపించకుండా ఉండడంతో ద్విచక్రవాహనదారులు ఇరువురు ప్రమాదవశాత్తు కిందపడి గాయాలపాలయ్యారు. ఈవిషయాన్ని తెలుసుకున్న ఎస్ఐ సంధ్య స్పందించి కంకరచిప్స్ తెప్పించి వర్షంలో తానే పారపట్టి గుంటలను పూడ్చేపనులు చేపట్టింది. హెడ్‌కానిస్టేబుల్ ప్రకాశరావు ఓవక్క సహకరిస్తుండగా, ఆమె ఈపనులకు పూనుకోవడంతో స్థానికులు,ప్రజలు హర్షం వ్యక్తంచేసారు. పట్టణంలో అనేక ప్రాంతాలలో రహదారులకు మరమ్మత్తులు చేయాల్సి ఉన్నా సంబంధిత ఆర్అండ్‌బిశాఖ యంత్రాంగం పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో అవి ప్రమాదాలకు నెలవుగా మారాయి. తాత్కాలికంగానైనా ఎస్ఐ సంధ్య చేపట్టిన పనులను స్ఫూర్తిగా తీసుకునైనా ఆర్అండ్‌బి అధికారులు మరమ్మత్తులు చేపట్టేదిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పొంగి ప్రవహిస్తున్న వాగులు, వంకలు, చెరువులు

కల్లూరు, జులై 20, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు గాను మండలంలోని 88 చెరువులు, కుంటలకు గాను 21 చెరువులు, కుంటలకు అలుగులు పడ్డాయి. మండలంలోని ఎర్రబోయినపల్లి, చంద్రుపట్ల, రఘునాథగూడెం, కల్లూరు, ఖాన్‌ఖాన్‌పేట, పేరువంచ, గోకారం, ఎర్రబోయినపల్లి, కొర్లగూడెం తదితర గ్రామాలలో ఉన్న చెరువులకు, కుంటలకు, అలుగులు పడటంతో రైతులు ఆనందంలో ఉన్నారు. దీంతో చెరువులు, కుంటలు ఆయకట్టు పరిధిలో పంటల సాగుకు సిద్దమవుతున్నారు. మరి కొన్ని చెరువులు శనివారంకల్లా మిగతావి కూడా పడతాయని నీటిపారుదల శాఖ అధికారులు రాజా రత్నాకర్, వెంకటేశ్వర్లు తెలిపారు. బంగాళఖాతంలో అల్పపీడనం కారణంగా రాగల రెండు రోజుల్లో భారీ వర్షాలు పడతాయని దీని వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీఓ, తహశీల్దార్‌లు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎస్ఐ షాకీర్, ఈవో కృష్ణారావు, డిఈ రత్నాకర్‌లు కల్లూరు పెద్ద చెరువును పరిశీలించారు.

## శిక్షణలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్ల బృందాలు

కల్లూరు, జులై 20, ప్రభాతవార్త

కల్లూరు ప్రాజెక్టు పరిధిలోని జూన్ నెల 19వ తేదీ నుండి జులై నెల 20వ తేదీ వరకు కల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధినందు బృందాల వారీగా శిక్షణా కార్యక్రమాలు జరిగాయి. కల్లూరు ప్రాజెక్టు పరిధిలో 275 మంది అంగన్‌వాడీలు టీచర్లు బృందాలుగా ఈ శిక్షణలో పాల్గొన్నారు. పలు అంశాలపై టీచర్లకు అవగాహ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు సుజాత, సిడిపిఒ మెహరున్నీసాబేగం, ఏసిడిపిఒ మహబూబ్ అలీ, పర్యవేక్షకులు, టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కల్లూరు మండలంలో శనివారం అమ్మబాట, అంగన్‌వాడీ బాట కార్యక్రమాలు ప్రతి కేంద్రం నందు ఘనంగా నిర్వహించారు.ఫోటో

## కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: తోట దేవీప్రసన్న

కొత్తగూడెం అర్బన్, జూలై 20 - ప్రభాతవార్త:



సింగరేణిలోని ప్రైవేట్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి భవన్‌లో ఐఎన్‌టీయూసీ యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్, వేజ్‌బోర్డు మెంబర్, రాష్ట్ర కనీస వేతన సలహాదారు మండలి కార్పోరేషన్ ఛైర్మన్ జనక్‌ప్రసాద్‌ను జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న కోరారు. ప్రైవేట్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికుల వేతన పెంపు కోసం వారి ఉద్యోగ భద్రత విషయంపైన ప్రస్తుతం వాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలపైన పరిష్కారం కోసం ప్రయత్నిస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడివాడ రాజేంద్ర ప్రసాద్, భాస్కర్, రామారావు, శ్రీకాంత్, జయకృష్ణ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు సాయం



సత్తుపల్లి, జూలై 20, ప్రభాతవార్త:

గత మూడు రోజుల నుండి కురుస్తున్న ఎడతెరపి లేని వర్షాల మూలంగా మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన గట్టు బజారులో నివాసముంటున్న యానాదుల ఇళ్లలో వర్షపు నీరు చేరడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ యువ నాయకుడు దాసరి మధు మోహన్‌రెడ్డి (మధు బాబు) ఎమ్మెల్యే డా. మట్టా దయానంద్‌ల సూచనల మేరకు గంగారంకు చెందిన దాసరి , మట్టా యువ సేన సభ్యులు, కోలగట్ల చెన్నకేశ్వరరావు ఆధ్వర్యంలో యువ సేన బృందం నీట మునిగిన యానాదుల కుటుంబాలవారి వద్దకు వెళ్లి వారికి పునరావాస కేంద్రమైన స్థానిక ఎస్టీ భవన్‌లోకి తీసుకెళ్లడం జరిగింది. హాస్టల్ వార్డెన్ కృష్ణను సంప్రదించి నీటమునిగిన యానాదుల కుటుంబాలకు ఆశ్రయం ఇచ్చి వసతి సౌకర్యం కల్పించారు.

## ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షునిగా బజ్జూరి రమణారెడ్డి

బోనకల్, జూలై 20, ప్రభాతవార్త



బోనకల్ సబ్ డివిజన్‌లో వర్క్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ జిల్లా యూనియన్‌లో అంచెలంచెలుగా ఎదుగుతూ ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షునిగా బజ్జూరి రమణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జిల్లా అధ్యక్షుడు టిఎన్‌జిఓఎస్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హాసన్ సమక్షంలో ఎన్నికల అధికారి మంచు వీర నారాయణ పర్యవేక్షణలో ఈ ఎన్నిక కార్యక్రమం జరిగింది. ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ నిరతరం పోరాటం చేస్తూ వారి సమస్యలు పరిష్కరిస్తూ చురుకైన వ్యక్తిగా మండలంలో, జిల్లాలో నాయకుడిగా పేరు తెచ్చుకున్న రమణారెడ్డి ఎన్నికల పట్ల బోనకల్ సబ్ డివిజన్ డిఇ తమ్మారపు వెంకటేశ్వర్లు, ఏఈఈ కూరపాటి రాజేష్, ఆఫీసు సిబ్బంది, మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, పలువురు రైతులు అభినందనలు తెలిపారు.

## మున్సిపాలిటీలో అవినీతిపై చర్యలు తీసుకోవాలి

కొత్తగూడెం టౌన్, జూలై 20 - ప్రభాతవార్త:

కొత్తగూడెం మున్సిపాలిటీ జరుగుతున్న అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని, ఇటీవల నిర్వహించిన, వేసిన అన్ని రకాల టెండర్లను వెంటనే రద్దు చేసి మరలా టెండర్ ప్రక్రియ నిర్వహించాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ రాష్ట్ర కీన్వనర్ జేబీ శౌరి, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్, సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్‌లు మాట్లాడుతూ... ఇటీవల నిర్వహించిన టెండర్ ప్రక్రియలో కనీస నిబంధనలు పాటించలేదని, తద్వారా మున్సిపాలిటీకి లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని ఆరోపించారు. మాంసం వ్యర్ధాలను రవాణా చేసుకునేందుకు పాల్వంచ మున్సిపాలిటీలో టెండర్ నిర్వహించగా తొమ్మిది నెలలకు రూ.23,05,000 వేలంలో దక్కించుకున్నారని, కొత్తగూడెం మున్సిపాలిటీలో అందుకు భిన్నంగా ఏ విధమైన టెండర్ నిర్వహించకుండా గతంలో టెండర్ నిర్వహిస్తున్న వ్యక్తికే కేవలం రూ.2 లక్షలకు టెండర్ కాలాన్ని సంవత్సరం పొడిగించడం మూలంగా 20 లక్షలకు పైగా ఆదాయానికి గండి పడేలా చేశారని ధ్వజమెత్తారు. మున్సిపాలిటీలో జరుగుతున్న అనేక అవకతవకలను సమగ్రంగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. మున్సిపాలిటీ పనితీరుపై సమీక్ష జరపాలని, అక్కడ జరుగుతున్న అవినీతి అక్రమాలకు సహకరిస్తున్న అధికారులపైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. సమస్యలపై సానుకూలంగా స్పందించి టెండర్ రద్దు చేస్తామని కలెక్టర్ అఖిలపక్షం నాయకులకు హామీ ఇచ్చారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున్‌రావు, ఆదివాసీ ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణదొర, సీపీఎం పట్టణ నాయకులు వీరన్న, వార్డు కౌన్సిలర్ తంగెళ్ల లక్ష్మణ్, దళిత సంఘాల నాయకులు బొమ్మెర శ్రీనివాస్, మురళీ పాల్గొన్నారు.

# కోటిన్నర దారిమళ్ళిందా ?

**పెదవాగు మరమ్మతుల్లో చేతివాటం**

**కేంద్రం కళ్ళుకప్పిన ఇరిగేషన్**

**వీళ్ళకి సంబంధమే లేనప్పుడు ముంజూరు ఇచ్చిందెవరు**

**తెరవెనుక కథ నడిపిన పెద్దలెవరు**

**క్రస్ట్‌గేట్ రిపేర్ల వివరాలేంటి**

**ధ్వంసమైన రిజర్వాయర్ బాగుచేతకు రూ.25కోట్ల ప్రతిపాదనలు**

**జిఆర్ఎంబి అనుమతి అనివార్యమంటున్న ఇంజనీర్లు**

**ఆ నలుగురిపై చర్యలకు రంగం సిద్ధం**

అశ్వారావుపేట-ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి జలగం.వెంగళరావు కలల కట్టడం పెదవాగు ప్రాజెక్ట్ సర్వనాశనమై రెండోరోజు దాటింది. ఈ విషాదం నుంచి అందరూ కాస్త కోలుకుని భవిష్యత్తు గురించి ఆలోచించడం మొదలెట్టారు. వరద పీడిత ప్రాంతాల్లో రాజకీయ ప్రముఖుల-ప్రభుత్వ ఉన్నతాధికార్ల పర్యటనలు, బాధితులకు ఓదార్పులు, నష్టపరిహారపు హామీలు, అంచనా బృందాల హడివిడిలు ఇదంతా మామూలే. రాష్ట్ర నీటిపారుదల విభాగం కూడా "ఇప్పుడేంచేయాలి" అనే దానిపై మందలపల్లిలోని వారి కార్యాలయంలో శనివారం కిందామీదా పడ్డారు. చివరికి తెలిసిందేంటంటే., ధ్వంసమైన ఆనకట్ట పునరుద్ధరణకు గరిష్ఠంగా రూ. 25కోట్ల సాంకేతిక అంచనాలను ఖరారు చేశారట.

అంతే కాదు ఈ ప్రాజెక్ట్‌ని 2022 లోనే గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ కి అప్పగించేశారు కాబట్టి.,ఇక్కడ ఒక్క రూపాయి విలువ చేసే పనిచేపట్టినా ఇందులో ఆంధ్రా సర్కార్ 85 పైసల వాటా ఇవ్వాలి కాబట్టి.,ఆ సమన్వయాన్ని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని "జిఆర్ఎంబి" సమకూర్చాలి కాబట్టి.,ప్రస్తుత మరమ్మతు ప్రతిపాదనలను రాష్ట్ర నీటిపారుదల శాఖ "అదే రివర్ బోర్డుకి" ప్రతిపాదనలు పంపాలని తీర్మానించినట్లు తెలిసింది. బాగుంది బాగుంది.,అంటే జిఆర్ఎంబి కి చెప్పకుండా, వారి అనుమతి లేకుండా, దాయాది తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ 85శాతం వాటా నిధులు ఇవ్వకుండా పెదవాగు ప్రాజెక్ట్ మరమ్మతు అసాధ్యమని వీళ్ళు అంగీకరించినట్లే కదా. ఇదిగో ఇక్కడే అసలు కిటుకు దాగున్నది. అదేంటో చర్చిద్దాం.

### రూ.కోటిన్నర ఖర్చు చేసినప్పుడు ఒంటిమీద స్పృహ లేదా

ఈ ప్రాజెక్ట్ తమది కాదని., గోదావరి మేనేజ్‌మెంట్ బోర్డుదని., రాష్ట్ర ఇరిగేషన్ పెద్దలకి అవగాహన ఉన్నప్పుడు.,మరి ఏడెనిమిది నెల్ల క్రితం ఇదే ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్ల మరమ్మతులకు కనీసం కేంద్ర ప్రభుత్వానికి తెలియకుండా రూ.కోటిన్నర నిధులను ఏవిధంగా మంజూరు తెచ్చారో చెప్పాల్సిన పరిస్థితి ఇప్పుడు వారికి ఎదురైంది. విభజన చట్టంలో పొందుపరచిన నిబంధనలకు ఈచర్య పూర్తి విరుద్ధం. 85శాతం ఆయకట్టు ఆంధ్రాలో ఉన్నప్పుడు వాళ్ళివ్వాల్సిన వాటా ధనాన్ని కనీసం అడక్కుండా.,నూటికి నూరుశాతం బడ్జెట్‌ని తెలంగాణా ఇరిగేషన్ ఎందుకు వెచ్చించినట్లు. జిఆర్ఎంబి కి మాటమాత్రమైనా చెప్పకుండా ఈ హడావిడి పనులు ఎందుకు చేశారు. ఎవరికోసం చేశారు. క్రస్ట్‌గేట్లకు సంబంధించి ఏఏ మరమ్మతులు



చేపట్టారు. ఇంత బరితెగింపుకు తెరవెనుక నుంచి ఉతమిచ్చిందెవరు. కోట్లు ఖర్చుచేసినా కేవలం ఏడుమాసాల వ్యవధిలోనే గేటు ఎత్తాల్సిన మోటారు ఎందుకు కాలిపోయింది. అసలా మూడు గేట్లలో ఇంతడబ్బు పెట్టి చేసే పనేముందో. అంతా గందరగోళం. కేవలం కమీషన్లకోసమే నిబంధనలకు నిప్పుపెట్టి కేంద్రం కళ్లుకప్పి ఇలా చీకటిదెబ్బలు వేశారనే ఆరోపణలు అన్నివైపులనుంచీ కమ్ముకుంటున్నప్పుడు కాదని ఎలా సమర్ధించుకుంటారో ఆలోచించుకోవాలి. పెద్దఎత్తున ఈ కోటిన్నర లో అవినీతి జరిగిందంటున్నారు. మీరేమంటారో మరి. దీనికి సంబంధించిన సమగ్ర సాంకేతిక సమాచారం త్వరలో అందబోతున్నది. అది చేతిలో పడితే ఈ ఖర్చు వ్యవహారం సమగ్రంగా బయటపడుతుంది. ప్రాజెక్ట్ ప్రస్తుత మరమ్మతు కోసం జిఆర్ఎంబి అప్రూవల్ పొందాలని తెలిసినప్పుడు, మొన్నటి కోటిన్నర తాలూకు చీకటి మంజూరీల సంగతేంది.

### ఆ నలుగురిపై చర్యకు సిఫార్స్

పెదవాగు ప్రాజెక్ట్ లేచిపోవడానికి నలుగురు ఇంజనీర్లను బాధ్యుల్ని చేస్తూ ఉన్నతాధికారులు మెమోలు జారీ చేశారు. ఎస్ఈ శ్రీనివాసరెడ్డి, ఈఈ సురేష్‌కుమార్, డిఇఇ కృష్ణ, ఎఈ కృష్ణ లు ఇందులో ఉన్నారు. దీనికి వీళ్ళు చెబుతున్న సమాధానాలు కూడా ఈవిధంగా ఉన్నాయి. ఈ విధ్వంసంలో తమ బాధ్యతారాహిత్యం ఏమీలేదని వారు వాదిస్తున్నారు. రిజర్వాయర్ క్యాచ్‌మెంట్ ఏరియా లో గడచిన వందేళ్లకాలంలో ఎప్పుడూ లేని విధంగా 31సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందంటున్నారు. జల్లేరు, కావడి గుండ్ల, బుట్టాయగూడెం పరిసరాల్లో కురిసిన అతిభారీ వర్షానికి పెదవాగు ద్వారా అతితక్కువ సమయంలో 76వేల క్యూసెక్కుల వరద వచ్చిపడిపోయిందని వారంటున్నారు. డ్యామ్ కెపాసిటీ కేవలం 40500 క్యూసెక్కులు కాగా, ఇంతటి ఇన్‌ఫ్లో పరిస్థితిని ఇక్కడిదాకా తెచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఉదయం 9గంటలమే తామంతా ప్రాజెక్ట్ మీదనుంచి తమ పైని అధికారులకు ఎప్పటికప్పుడు ఇక్కడి పరిస్థితిని వివరించామన్నారు. సైరన్ మోగించామని, మధ్యాహ్నం 12.40 కి మూడుగేట్లూ తెరిచి వరదనీటిని బయటకు పంపామని, లోతట్టు అవసరాలకు ఒక గేటుని కొంచెంసేపు దించాల్సి వచ్చిందని, ఆ సందర్భంలో మాత్రమే అనుకోకుండా మోటారు కాలి గేటు లేవలేదని స్పష్టంచేశారు. ఇన్‌ఫ్లో-ఔట్‌ఫ్లో బ్యాలెన్సింగ్ విషయంలో తాము ఎలాంటి లోపాలూ చేయలేదని, ప్రకృతి ప్రకోపంతో సాయంత్రం 4గంటల తరువాత చేయిదాటిపోయిందని ఆ ఇంజనీర్లు ప్రభాతవార్తకు వివరించడమే కాకుండా, ఇదే విషయాన్ని పై అధికారులకు నివేదిస్తామని కూడా చెప్పారు.

### ఇరిగేషన్ ఇంజనీర్లపై సస్పెన్షన్ వేటు ?

**ప్రభుత్వానికి ఉన్నతాధికారుల సిఫార్స్**

**ఒకటి రెండు రోజుల్లో ఉత్తర్వులు**

వరదల్లో ప్రతిష్ఠాత్మక పెదవాగుప్రాజెక్ట్ ధ్వంసమైన సంఘటనలో నలుగురు ఇంజనీర్లను బాధ్యుల్ని చేస్తూ వారిపై సస్పెన్షన్ వేటుకై, రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్స్ వెళ్ళింది. ఈ విషయాన్ని ఓ ఉన్నతాధికారి కొందరు పత్రికలవారికి శనివారం బాగా పొద్దుపోయాక స్పష్టం చేశారు. ఇఇ శ్రీనివాసరెడ్డి, ఎస్ఇ సురేష్‌బాబు, అశ్వారావుపేట డిఇఇ కృష్ణ, ఎఇ కృష్ణలు ఇందులో ఉన్నారు. ఒకటి రెండు రోజుల్లో ఉత్తర్వులు వెలువడనున్నట్లు పక్కా సమాచారం.

# భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**ఖమ్మం, జులై 20, ప్రభాతవార్త:**

భారీ వర్షాల నేపథ్యంలో ఆస్తి,ప్రాణ నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శనివారం టెలికాన్ఫరెన్స్ ద్వారా రెవిన్యూ, మునిసిపల్, పంచాయితీరాజ్, ఇర్రిగేషన్ అధికారులకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డ్రెయిన్స్‌లలో నీటి ప్రవాహానికి అడ్డంకులు కలగకుండా ప్రతి డ్రైయిన్ నుండి వర్షపునీరు ఆటంకం లేకుండా ప్రవహించేలా చూడాలన్నారు. జిల్లాలోని నీటి వనరుల నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. రిజర్వాయర్, చెరువుల నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆయన తెలిపారు. పొంగుతున్న



వాగులు, నిండివున్న చెరువుల వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. నీటి ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్టుల వద్ద రాకపోకలు నిలిపి, బారికేడ్లు, సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని బాధ్యత గల అధికారులు పర్య వేక్షణ చేయాల న్నారు. కూలిపోయే ఇళ్లలో నివశిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. లోతట్లు ప్రాంతాల ప్రజలకు పాఠశాల, గ్రామ పంచాయితీ, ప్రభుత్వ భవనాలను గుర్తించి పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాల న్నారు. పునరావాస కేంద్రాల వద్ద వైద్య శిబిరాల ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ వైర్లు తెగిపోతే వెంటనే మరమ్మత్తులు చేయాలని, వ్రేలాడే విద్యుత్ తీగలు, ఇండ్లపై నుండి వెళ్లే తీగలు, రక్షణ లేని ట్రాన్స్ఫార్మర్ల పట్ల అన్నిజాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ షాక్‌లతో ఎలాంటి ప్రాణనష్టం వాటిల్లకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నీరు నిల్వలు ఉండకుండా, చెత్త నిల్వలు లేకుండా చూడాలన్నారు. రెవిన్యూ, పోలీస్,పంచాయితీ రాజ్, విద్యుత్, మునిసిపల్, ఇర్రిగేషన్ తదితర శాఖల అధికారుల క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, ఖమ్మంనగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఇరిగేషన్ సిఇ విద్యాసాగర్, విద్యుత్ ఎస్ఇ సురేందర్, ఆర్డీవోలు, ఎంపిడిఓలు తహశీల్దార్లు, మునిసిపల్ కమీషనర్లు అధికారులు పాల్గొన్నారు.

## ఉర్రూతలూగించిన పల్లెపాటలు

**పాటలతో దద్దరిల్లిన భక్తరామదాస్ కళాక్షేత్రం**

**ఖమ్మం కల్చరల్, జులై 20, ప్రభాతవార్త:**

ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో శనివారం రాత్రి జరిగిన పల్లె పాటల ప్రస్థానం పాటకు పాగి పాటకు పాతికేళ్లు కార్యక్రమంలో ప్రముఖ గాయకులు ఆలపించిన పల్లె పాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. గాయకుడు పాగి వెంకన్న పాటల ప్రస్థానంకు పాతికేళ్లు నిండిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన నిర్వహించి ప్రారంభించాడు. పాగి వెంకన్న పాటల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులను చవిచూసాడని పాటని నమ్ముకుని జీవనం గడుపుతున్నాడని ప్రముఖ గాయకుడు గిద్దె రామ నరసయ్య అన్నారు. ఆయన వెంకన్నను హత్తుకుని పాట పాడుతూ ఆకట్టుకున్నాడు. ఎంతోమంది గాయకులు పల్లెపాటలు పాడి ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ జర్నలిస్టు చిర్రారవి అధ్యక్షత వహించగా ప్రజాగాయకుడు యశ్వంత్ ఎంతోమంది గాయకులు పల్లె



పాటలు పాడి ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ జర్నలిస్టు చిర్రా రవి అధ్యక్షత వహించగా ప్రజా గాయకుడు యశ్వంత్ మేడం శేషగిరి, జబర్దస్త్ రాజమౌళి, లింగాల రవికుమార్, ముత్తమాల ప్రసాద్, గుద్దేటి వీరభద్రం, నిర్మల పమ్మిరవి, కొమర వెంకన్న పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అత్యవసరమైతేనే బయటకు రండి**

**ఏసీపీ ఆధ్వర్యంలో గ్రామాల్లో పర్యటించిన పోలీసులు**

**సత్తుపల్లి, జూలై 20, ప్రభాతవార్త:**



గత కొద్ది రోజుల నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామాల్లో ప్రమాదాలు జరిగే పరిస్థితుల దృష్ట్యా వర్షాలు తగ్గేంత వరకు ప్రజలు, పిల్లలు సైతం ఇళ్లల్లో నుండి బయటకు రాకుండా జాగ్రత్తలు పాటించాలని సత్తుపల్లి డివిజన్ పోలీస్ యంత్రాంగం ప్రజలను అప్రమత్తం చేసి సూచనలిస్తుంది. కల్లూరు డివిజన్ పరిధిలోని సత్తుపల్లి, వేంసూరు, విఎం బంజర్, కల్లూరు, ఏన్కూర్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో వర్షాల ప్రభావం మూలంగా చెరువులు, వాగులు, వంకలు పొంగి వరద ఉధృతంగా ఉన్న దృష్ట్యా ప్రాణ నష్టం, పశువులకు నష్టం జరగకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన సమయం వచ్చిందని కల్లూరు ఏసీపీ అనిశెట్టి రఘు ప్రజలను కోరుతున్నారు. గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాల ప్రభావం మూలంగా చిన్న, పెద్దా చెరువులతో పాటు వాగుల్లో సైతం వరద నీరు ఉధృతంగా చేరడంతో ఏసీపీ ఎ. రఘు ఆధ్వర్యంలో శుక్రవారం సత్తుపల్లి సీఐ టి. కిరణ్ , వేంసూరు ఎస్ఐ వీర ప్రసాద్‌లతో కలిసి వరద ప్రభాంగా దుద్దుపూడి, కందుకూరు గ్రామాల మధ్యలో రోడ్డు పైకి వస్తున్నటువంటి వరద నీటిని వారు పరిశీలించారు. ప్రజలు మూర్ఖంగా వరద నీటినిక ఎదురుగా వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. ఈ వర్షాల ప్రభావంగా ప్రజలకు, పశువులకు ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు ఏసిపి రఘు కొన్ని సూచనలు ఇచ్చారు. వర్షానికి తడిచిన విద్యుత్ స్తంభాలు, గోడలను తాకవద్దని వాటికి కరెంటు పాసై ప్రాణ నష్టం జరిగే అవకాశాలుంటాయని అన్నారు. ఇనుప జి వైర్ల పై గృహిణిలు బట్టలు ఆరవేయవద్దని ఈ వైర్లకు కరెంట్ పాసవుతుందని అన్నారు. శిథిలావ్థలో మరియు మట్టి గోడల్లో నివాసముండవద్దని అవి ఊహించని విధంగా కూలి ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. పిడుగులు పడుతున్నపుడు, ఈదురుగాలులు వచ్చేప్పుడు రైతులు మరియు ( ప్రజలు చెట్ల కింద ఉండవద్దని , రైతులు వ్యవసాయ బావులు మరియు బోర్ల వద్ద తడిసిన స్టాటర్ బాక్స్‌లను, ఫీజ్‌లను చేతులతో ముట్టవద్దని, చిన్న పిల్లలు, ఈత రాని వారు ఎట్టి పరిస్థితుల్లో చెరువుల్లో , వాగుల్లో చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉంటాయని వాహనదారులకు నీటితో నిండిన గుంతలు కనపడవని జాగ్రత్తగా నెమ్మదిగా ప్రయానించాలని, వర్షాలకు కల్వర్టులు, లోలెవల్ వంతెనల మీద నుండి నీరు ప్రవహిస్తున్నప్పుడు అందులో నుండి నడవడానికి గానీ దాటేందుకు కానీ సాహసం చేయవద్దని సూచించారు. గర్భిణీ స్త్రీలు ఎవరైనా లోతట్టు ప్రాంతాల్లో ఉంటే సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని వరదల్లో చిక్కుకునే అవకావం ఉంటే వెంటనే ఎత్తైన ప్రాంతాలకు వెళ్లాలని, లోతట్టు ప్రాంత ప్రజలు అను నిత్యం అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్తితిలో 100 కు డయల్ చేయాలని లేదంటే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఏసీపీ రఘు ప్రజలను కోరుతున్నారు.

# ప్రజలకు అందుబాటులో జిల్లా పోలీసులు

**- భారీ వర్ష సూచన నేపద్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**





**కొత్తగూడెం క్రైం, జూలై 20 – ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాబోయే రెండు రోజుల్లో భారీ వర్ష సూచన నేపద్యంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ వర్షాల కారణంగా వరదలు సంభవించే అన్ని ప్రదేశాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు వారిని అప్రమత్తం చేస్తూ ఉండాలని తెలియజేశారు. ఎగువన కురుస్తున్న అధిక వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది క్రమేపి పెరుగుతుందని, పరివాహక ప్రాంతాల్లోని ముంపు ప్రభావిత లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఇతర శాఖల సమన్వయంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇప్పటికే జిల్లాలని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వరద నీటి ఉధృతితో రాకపోకలకు ఆటంకాలు కలుగుతన్న రహదారుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి ఆ ప్రదేశాలలో గస్తీని ముమ్మరం చేయడం జరిగిందన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావొద్దని విజ్ఞప్తి చేశారు. వర్షాల కారణంగా రోడ్లపై గుంతలు ఏర్పడి నీటితో నిండటం వల్ల వాహనాల టైర్లు జారి రోడ్డు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని, సూచించారు. ఆపదలో ఉన్న వారు డయల్ 100కు ఫోన్ చేసి పోలీసుల సేవలను వినియోగించుకోవాలని కోరారు.

## సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్ నాయక్

**లక్ష్మీదేవిపల్లి, జూలై 20 – ప్రభాతవార్త:**



సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా లావుడ్యా వెంకటేష్ నాయక్ నియమితులయ్యారు. మండలంలోని గడ్డిగుట్ట గ్రామానికి చెందిన వెంకటేష్ నాయక్‌ను సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం సేవాలాల్ సేన కోర్ కమిటీ చైర్మన్ త్రీ సభ్య కమిటీ సభ్యులు దారావత్ ప్రేమ్‌చంద్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆంగోత్ రాంబాబు నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్ రేఖ్యా నాయక్‌లు నియామకపు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. తనపై నమ్మకంతో అవకాశం ఇచ్చిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శాకాంబరి దేవి అలంకరణలో అమ్మవారు



**చుంచుపల్లి, జూలై 20 – ప్రభాతవార్త:** మండలంలోని బాబూక్యాంప్ అమ్మవారి ఆలయంలో ఆషాడమాసం సందర్భంగా శనివారం అమ్మవారిని అన్ని రకాల కూరగాయలతో శాఖాంబరి దేవిగా అలంకరించారు. ఆలయ పూజారి విజయ ఆచార్య ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక అలంకరణ జరిగింద.ఇ ఆలయ కమిటీ సభ్యులు, పాలక మండలి సభ్యులు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## వీధికుక్కలు స్వైర విహారం చేస్తే సమాచారం ఇవ్వండి

**- మున్సిపల్ కమిషనర్ స్వామి**

**పాల్వంచ టౌన్, జూలై 20 – ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలో వీది కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి స్పష్టం చేశారు. శనివారం ఆయన మీడియా ద్వారా ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం వీధికుక్కలు మనుషులపై దాడి చేస్తున్నాయని, విచక్షణా రహితంగా దాడి చేసి గాయపరుస్తున్నాయని తమ దృష్టికి వచ్చిందని, ఒక గుంపుగా సంచరిస్తూ ప్రజలపై దాడి చేసే వీది కుక్కలు కనపడితే తమకు సమాచారం అందించాలని, సిబ్బంది వాటిని పట్టుకోవడం జరుగుతుందని అన్నారు.

## 108 వాహనంలో మహిళ ప్రసవం

**- మగబిడ్డకు జన్మనిచ్చిన గర్బిణీ**

**- తల్లీబిడ్డ సురక్షితం**



**జూలూరుపాడు, జూలై 20 – ప్రభాతవార్త:** పురిటినొప్పులు ఎక్కువగా రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. మండలంలోని మొద్దులగూడెం గ్రామానికి చెందిన దొడ్డ మానస నిండు గర్బిణీ. ఈ క్రమంలో మానసకు శుక్రవారం అర్ధరాత్రి సమయంలో పురిటినొప్పులు ఎక్కువగా రావడంతో స్థానికంగా ఉన్న ఆశా వర్కర్ విజయకు ఫోన్ చేశారు. విషయం తెలుసుకున్న ఆమె వెంటనే 108 వాహనాన్ని మొద్దులగూడెం వచ్చే విధంగా ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో 108 వాహనం సదరు గర్బిణీ ఇంటికి చేరుకొని మానసను ఎక్కించుకొని పీహెచ్‌సీకి తరలిస్తున్న క్రమంలోనే పురిటినొప్పులు ఎక్కువ కావడంతో గమనించిన ఈఎంటీ రవి సదరు గర్బిణీకి పురుడుపోశారు. మానస మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని డాక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా సకాలంలో స్పందించి పురుడు పోసిన 108 సిబ్బంది ఈఎంటీ రవి, ఆశా వర్కర్ విజయ, పైలెట్ శ్రీనులను డాక్టర్ అభినందించారు.

## బదిలీపై వెళ్తున్న టీచర్‌కు సన్మానం

**లక్ష్మీదేవిపల్లి, జూలై 20 – ప్రభాతవార్త:**



ప్రభుత్వ ఉపాధ్యాయులకు బదిలీలుసర్వసాధారణమే అని, వారి సర్వీసులో అనేక ప్రాంతాల్లో పనిచేయాల్సి వస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీనాయక్ అన్నారు. శనివారం మండలంలోని లాలుతండా ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న బిజ్జ శ్రీనివాస్, బానోత్ స్వామి అనే టీచర్లను ఆయన సన్మానించారు. అదే విధంగా పంచాయతీ కార్యదర్శి రుబీనా బేగంను కూడా సన్మానించి వీడ్కోలు పలికారు. నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు శంకర్, శారదలను స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వాంకుడోత్ సక్రు, వాంకుడోత్ బాలు, తేజావత్ జయశంకర్, అంగన్‌వాడీ టీచర్ కవిత, పంచాయతీ గుమస్తా సతీష్ పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన ఏవో

**పాల్వంచ రూరల్, జూలై 20 – ప్రభాతవార్త:**



తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారి శంబోశంకర్ శనివారం సందర్శించారు. నాగారం, నారాయణరావుపేట, సంగెం, దంతెలబోర, గంగదేవిగుప్ప గ్రామాల్లో పర్యటించారు. రైతులకు ఇంకా తుఫాన్ ప్రభావం ఉందని, పత్తి చేలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. నాట్లు ఇంకా పడలేదు కాబట్టి వరికి ఎలాంటి నష్టం లేదని, కిన్నెరసాని ప్రరాజెక్టు నీరు కిందకు వదిలే అవకాశం ఉన్నందున మోటార్లు, పైపులు జాగ్రత్త చేసుకోవాలని సూచించారు.

## విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌ను నిషేదించాలి



**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి**

**కొత్తగూడెం లీగల్, జూలై 20 – ప్రభాతవార్త:** విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌ను నిరోధించేందుకు యాంటీ ర్యాగింగ్ పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని న్యాయమూర్తి భానుమతి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో శనివారం విద్యాసంస్థల్లో ర్యాగింగ్ నిషేదం అనే అంశంపై జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతీ కళాశాల ప్రాంగణంలో, నోటీసు బోర్డులో ర్యాగింగ్ నిరోధక హెల్ప్ లైన్ నంబర్, బోర్డును ఏర్పాటు చేయాలని తెలిపారు. కళాశాలకు నూతనంగా వచ్చే విద్యార్థుల పట్ల సీనియర్ విద్యార్థులు, కళాశాల యాజమాన్యం స్నేహభావంతో, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపేలా మెలగాలని అన్నారు. బహిరంగ ప్రదేశాలు, కళాశాల ప్రాంగణంలో ర్యాగింగ్‌ను నిలువరించేందుకు పోలీస్ వారు ప్రత్యేక నిఘా పెట్టాలని అన్నారు. ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టేందుకు సంబంధిత కళాశాల ప్రాంగణం, వసతి గృహాల్లో సీసీ కెమేరాలతో నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పురుషోత్తంరావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ నిరంజన్‌రావు, షీటీమ్ ఎస్సై రమాదేవిలు పాల్గొన్నారు.

## కోర్టులో సోలార్ పవర్ ఎనర్జీని ప్రారంభించిన జిల్లా జడ్జి

**కొత్తగూడెం లీగల్, జూలై 20 – ప్రభాతవార్త:**



కొత్తగూడెం కోర్టుల భవన సముదాయంలో నూతనంగా ఏర్పాటు చేసిన సోలార్ పవర్ ఎనర్జీని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, న్యాయమూర్తులు సాయిశ్రీ, శివ నాయక్, బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నిరంజన్‌రావు, మెండు రాజమల్లు, రామిశెట్టి రమేష్, సురేష్ పాల్గొన్నారు.